SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 346 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 31 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# శాసనసభ షురూ!

- దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం
- మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి
- మండలిలో దివంగత సభ్యులకు సంతాప తీర్మానం
- ఉభయ సభలు సోమవారానికి వాయిదా



శాసనసభ, మండలి సమా వేశాలు ప్రారంభమయ్యాయి. నూతన సభ్యులను మండలి చైర్మన్ గుత్తా పరిచయం చేశారు. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపట్ల ముఖ్యమంత్రి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. మ-రోవైపు మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డి మృతిపట్ల మండలిలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలపై చర్చ అనంతరం సమావేశాలు వాయిదా పడ్డాయి. 02









# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

## రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

### సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

### ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది.

**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది.

మిగతా 2 లో



02

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి

సురవరం సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



# పీపీటీ సంప్రదాయం ఎక్కడుంది?

గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి

సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు

.. వివరాలు 2లో

# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

ప్రసాదం కోసం సేవకుడిపై దాడి

దుండగుల కర్రల దాడిలో మృతి





04

# కాళేశ్వరంపై మరో పిటిషన్



పీపీటీకు భయం ఎందుకని హరీశ్ రావు ప్రశ్న 02

# యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన



- కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ
- సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా
- కేటీఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు 03

రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద బైఠాయించారు.

# రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు

## పులివెందుల ప్రజలే వారికి బుద్ధి చెప్పారు

- నాటకాలు ఆడడం వైసీపీకి అలవాటు.. నీళ్లు తేవడం ఎన్డీఏకు అలవాటు
- కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు
- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను... మాట నిలబెట్టుకున్నాను
- పోలవరం-బనకచర్లతో కరవు శాశ్వతంగా దూరం
- బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు సీఎం జలహారతి



**కుప్పం:** 'రప్పా రప్పా రాజకీయం అంటే ఏమిటో పులివెందుల ప్రజలే వైసీపీకి చూపించారు. విధ్వంస రాజకీయాలకు రాష్ట్రంలో చోటు లేదని ప్రజలే వారికి బుద్ధి చెప్పారు. రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం... అన్ని రంగాల్లోనూ సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలున్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్ట చివరి భూములకు నీటిని అందించాం. రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీకి జీర్ణం కాదు. వైసీపీకి నాటకాలు ఆడడం అలవాటు.. ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్

మిగతా 5 లో

# తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

14, 15 తేదీల్లో నిర్వహణ

స్పీకర్ అయ్యన్నపాత్రుడు



.. వివరాలు 5లో

# కుప్పం నియోజకవర్గానికి నీళ్లిచ్చింది జగన్

చంద్రబాబు క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్నారు

పోలవరం పనుల్లో తీవ్ర లోపాలున్నాయన్న అంబటి



05




## కాళేశ్వరంపై హరీశ్‌రావు
# మరోమారు పిటిషన్

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న

**హైదరాబాద్, ఆగస్ట్ 30:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే.. వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే.. ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

# పవర్ పాయింట్ సంప్రదాయం ఎక్కడుంది?

### గతంలో మేం అడిగితే ఇవ్వలేదే అన్న భట్టి

### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమన్న శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉ ంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. ప్రజలను ఎంతోకాలం తప్పుదోవ పట్టించలేరని అన్నారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు. తాము పూర్తి ప్రజాస్వామికంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు అందరికీ పూర్తిస్థాయిలో అవకాశం ఇస్తామన్నారు. తప్పులు చేసినవారికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎందుకు అని భారత రాష్ట్ర సమితి నేతలను ప్రశ్నించారు. తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం యూరియా కొరత ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా కోసం సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కేంద్ర మంత్రులతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారన్నారు. తమ ఒత్తిడితోనే యూరియా కొంత సాధించినట్లు- వివరించారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆమె పార్టీ నేతలతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. వరదలతో నష్టపోయిన వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం అన్ని పార్టీలు ముందుకు రావాలి. కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి రావడం లేదు. ఫామ్ హౌస్‌లో ఉ ండటంలో అర్థం ఏమిటి? అసెంబ్లీకి రాను.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్‌ను చెప్పమనండని విజయశాంతి అన్నారు.

## ఏడుగురు మావోల లొంగుబాటు




**ములుగు,ఆగస్ట్30:** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా పోరు కన్నా ఊరు మిన్న-మన ఊరికి తిరిగి రండి' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ- సభ్యుడు(ఆఈః) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

## గుత్తా అధ్యక్షతన బీఏసీ సమావేశం

**హైదరాబాద్,ఆగస్ట్30 :** తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన, ఆయన ఛాంబర్‌లో బిజినెస్ అడ్వైసరి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ- చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలిలో చర్చించాల్సిన ఎజెండాను ఖరారు చేశారు. మండలికి సంబంధించి ప్రత్యేకంగా బిఏసి సమావేశం నిర్ణయం తీసుకోవడం విశేషం.

# శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్ట్ 30:** తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై- శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డికు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్ తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన



ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం

- ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి
- సురవరం సంస్మరణ సభలో సీఎం రేంవత్ రెడ్డి




**హైదరాబాద్, ఆగస్ట్ 30:** పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ కార్యార్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం,ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని.. కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా,నమ్మకం ఉ ందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని.. 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్శిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం, బీసీ బిల్లుపై నేడు చర్చ

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్ట్30 :** అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై ఆదివారం నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ- (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు తెలిపారు. అయితే బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం,



అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే [illegible]ందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన

- కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ
- సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా
- కేటీఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు వివరించారు.



భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించు కుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని.. రైతుల కోసం వచ్చినట్లు పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు- వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా – కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం – రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# రెండు రోజులంటే ఎలా?

- కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం
- వరదలపై చర్చిద్దామంటే బురదరాజకీయం
- అందుకే బిఎసి నుంచి వాకౌట్ చేశాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు- నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చించరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు- గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు- రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సీటి పేరు మీద జరుగుతున్న అక్రమాలు.. సీఎం కుటు-ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై.. బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం.. పీపీటీకి అవకాశం ఇవ్వండి.. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి.. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు- కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా..? ఎజెండా నిర్ణయించకపోవడమేనా..? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# గోదావరికి పోటెత్తిన వరద

## నీట మునిగిన బాసర వీధులు

ఆదిలాబాద్, ఆగస్ట్ 30: నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జిలు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.



# యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

## వీరి రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు

## మండిపడ్డ వ్యవసాయ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.



# సీఎం రేవంత్‌తో సీఎస్ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్30 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు శాసనసభ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా రావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ని కలిశారు. తన సర్వీసును పొడగించినందుకు ఆయన సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులపై స్పందన లేని సీఎం రేవంత్

## బీజేపీఎల్పీ నేత ఏలేటి విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 30:** సీఎం రేవంత్ రెడ్డి గాలి మోటర్‌లో తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల పెద్దఎత్తున పంట నష్టం జరిగిందని చెప్పారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులను కాపాడాలన్న కనీస ఇంకిత జ్ఞానం ముంఖ్యమంత్రికి లేదన్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్టం, ప్రాణ నష్టం జరిగిందని, రైతులు నష్ట పోయారని చెప్పారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం సోయి లేకుండా అందాల పోటీల మీద, మూసీ నదిపై రివ్యూలు నిర్వహిస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో చర్చకు రావాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని, మూడు రోజులు మాత్రమే సభను నడపాల్సిన అవసరం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సీఎం చర్చలకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు. భేషరతుగా 4 వారాలపాటు- అసెంబ్లీ నిర్వహించాలని, ముఖ్యమంత్రికి దమ్ము, ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు.

# గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

## విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత

**చెన్నై, ఆగస్ట్ 30:** విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా.గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్‌లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని.. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి.. అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు. గ్రాడ్లిన్ రాయ్‌కు ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా లేవన్నారు. యువతలో హఠాత్తుగా సంభవిస్తున్న గుండెపోటు మరణాలకు ఒత్తిడి, దీర్ఘకాలిక పని గంటలే కారణమని పలువురు నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

# ఉర్దూ జర్నలిస్టులకు కంప్యూటర్లు

## ఉర్దూ అకాడమీ చైర్మన్‌తాహిర్ బీన్ హమాస్.



**హైదరాబాద్, ఆగస్ట్ 30 :** ఉర్దూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి 100 కంప్యూటర్లు సమకూర్చడానికి, వెనుకబడిన తరగతులు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంగీకరించారని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దన్ తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాదులో నిర్వహిస్తున్న ఉర్దూ జర్నలిస్టుల పునఃచరణ తరగతుల ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర జర్నలిస్టులకు ముఖ్యంగా ఉర్దూ జర్నలిస్టుల నైపుణ్యాన్ని పెంచే విధంగా ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ జర్నలిస్టుల కోసం ఉర్దూ అకాడమీ ద్వారా సహాయం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మాతృభాషకు తగినంత ప్రేరణ, ఆదరణ ఇవ్వాలని అన్నారు. మీడియా అకాడమీ జిల్లాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని, ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, సిద్దిపేట, వరంగల్ జిల్లాలలో తరగతులు నిర్వహించామని, హైదరాబాద్ మీడియా అకాడమీ ఆడిటోరియంలో మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల జర్నలిస్టులకు, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్, 3వ తేదీన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫ్యాక్ట్ చెక్, సైబర్ నేరాలపై ప్రత్యేక వర్క్ షాప్ అకాడమీ నిర్వహిస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ మాజీద్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ఆధునిక టెక్నాలజీని నేర్చుకుంటూ తమ రిపోర్టింగ్లో మెలుకువలు పెంచుకోవాలని అన్నారు. పాత తరంలో జర్నలిస్టు అంటే నిజం తెలిపేవాడు అనే అభిప్రాయము ఉండేదని మెల్లమెల్లగా అది పల్చబడుతున్నదని అన్నారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం



# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది. ఎందుకిలా జరిగిందో, జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రితం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడు తున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది. ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుదప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈఅనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్‌ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్దరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# దేశ రాజధాని ఢిల్లీలో దారుణం

- ప్రసాదం కోసం సేవకుడిపై దాడి
- దుండగుల కర్రల దాడిలో మృతి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** దేశ రాజధాని ఢిల్లీలో ఘోరం జరిగింది. ప్రసాదం వివాదం కారణంగా ఒకరు హత్యకు గురయ్యారు. కొందరు వ్యక్తులు.. ఆలయ సేవకుడిని అత్యంత దారుణంగా కర్రలతో కొట్టి చంపేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యారు. ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రముఖ కల్కాజీ ఆలయానికి కొందరు వ్యక్తులు దర్శనానికి వచ్చారు. సందర్శన తర్వాత ఆలయ సేవకుడు యోగేంద్ర సింగ్(35)ను ప్రసాదం అడిగారు. అడగ్గానే ప్రసాదం అందజేశాడు. మరింత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు యోగేంద్ర సింగ్ నిరాకరించాడు. దీంతో గొడవకు దిగారు. విచక్షణ మరిచిన గ్యాంగ్ కర్రలు తీసుకుని ఆలయ సేవకుడిపై దాడికి పాల్పడ్డారు. ఒక్కడిని చేసి మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అక్కడికక్కడే యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయ్యాయి. బాధితుడు ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలోని ఫట్టేపూర్ ప్రాంతానికి చెందిన యోగేంద్ర సింగ్ (35)గా పోలీసులు గుర్తించారు. గత 14 నుంచి 15 సంవత్సరాలుగా కల్కాజీ ఆలయంలో సేవాదార్‌గా పని చేస్తున్నాడు. భక్తులకు ఆచారాలు, నైవేద్యాల విషయంలో సహాయం చేస్తుంటాడు. కానీ కొందరు దుండగులు అకారణంగా



కొట్టి చంపేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. స్థానికులు బాధితుడిని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. అప్పటికే మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. దక్షిణపురి నివాసి అయిన 30 ఏళ్ల అతుల్ పాండే అనే నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

### ఢిల్లీలో ప్రజలు క్షేమంగా లేరని కేజ్రీవాల్ వ్యాఖ్య

ఆలయ సేవకుడు దారుణ హత్య ఘటనపై ఆ రాష్ట్ర మాజీ సిఎం అరవింద్ కేజీవ్రాల్ అధికార బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అసలు ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఆలయంలో సేవకుడిని హత్య చేసేముందు ఆ దుర్మార్గుల చేతుల వణకలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇది శాంతి భద్రతల వైఫల్యం కాకపోతే మరేమటి అని ఆయన ఎక్స్‌లో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి నాలుగు ఇంజన్లు ఢిల్లీని ఇంతటి స్థితికి తీసుకువచ్చాయి. ఇప్పుడు దేవాలయాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీలో ఎవరైనా సురక్షితంగా ఉన్నారా? లేదా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ సేవకుడి పేరు యోగేంద్ర సింగ్. ఢిల్లీలో పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది అని ఆప్ ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ అన్నారు. పోలీసులు చట్టాలను గౌరవించే ప్రజలను బెదిరిస్తారు. దొంగలు, గూండాలు, గ్యాంగ్‌స్టర్లకు పోలీసులంటే అస్సలు భయం ఉండదు. డబ్బుతోనే ప్రతిదాన్ని నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నారు.

# సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

### ఆయన గెలుపు అవసరముందని వెల్లడి ● ఐదు వామపక్షాల విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ-లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు- వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

### అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

**వాషింగ్టన్, ఆగస్ట్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునిచింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంకోర్టులో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు- ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు ఆగస్టు 30న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు- రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు- ఆగస్టు 29తో పోల్చితే శనివారం అంటే ఆగస్టు 30న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు- మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. ఆగస్టు 30న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు- కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు- రూ.131 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

# మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

- మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి
- శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 30:** ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మారుతున్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి




ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజన్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి.

# ఏడేళ్ల తర్వాత చైనాకు మోదీ

**తియాంజిన్:** ప్రధాని నరేంద్ర మోదీ చైనాకు చేరుకున్నారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు ఆయన తియాంజిన్‌లో ల్యాండ్ అయ్యారు. ఆది, సోమవారాల్లో తియాంజిన్ వేదికగా నిర్వహించనున్న ఎస్‌సీవో సదస్సుకు హాజరుకానున్నారు. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ సహా ఆయా దేశాధినేతలతో భేటీ కానున్నారు. ప్రపంచ ఆర్థిక క్రమం(ఆర్డర్)లో స్థిరత్వం తీసుకురావాలంటే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన భారత్, చైనా తప్పనిసరిగా కలిసి పనిచేయాలన్న ప్రధాని మోదీ.. జపాన్ పత్రిక యోమియురి షిమ్‌బన్‌కు శుక్రవారం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్%-%చైనా సంబంధాల ఆవశ్యకతను మోదీ వివరించారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సౌభాగ్యం కోసం ఆసియాలో దిగ్గజ దేశాలైన భారత్, చైనా మధ్య స్నేహ సంబంధాలు బలపడాల్సిందేనని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సాగిస్తున్న టారిఫ్‌ల యుద్ధాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్%-%చైనాలు ఒక్కటైతే ఇరుదేశాలతోపాటు ప్రపంచ దేశాలకు సైతం మేలు జరుగుతుందని మోదీ చెప్పారు. 2018లో చైనాలో చివరిసారి ప్రధాని మోదీ పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.



# వైసీపీకి.. రప్పా.. రప్పా!



మొదటి పేజీ తరువాయి

వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ–నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జాలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కుప్పంలో పర్యటించిన చంద్రబాబు తన నివాసం నుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి చేరుకుని జలహారతి ఇచ్చారు. సంప్రదాయ పద్దతిలో పంచెకట్టుకుని కృష్ణమ్మకు జలహారతి అందించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పంచి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పరమసముద్రంచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నన్ను ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన నా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకురావడంతో నా జన్మ ధన్యమైంది. నా సంకల్పం నెరవేరింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కృష్ణా పుష్కరాలు 2028లో వస్తుంటే కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే వచ్చాయి. కుప్పం ప్రజలు నన్ను ఇంటి బిడ్డగా ఆదరించారు. వారికి నేను ఏం చేసినా తక్కువే' అని చంద్రబాబు అన్నారు. 'ఆనాడు ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణంతో కాటన్ దొర... కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితి మార్చేశాడు. అందుకే కాటన్ దొరను అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. అలాగే ఎన్టీఆర్ కృష్ణా మిగులు జలాలు సీమకు తేవాలని సంకల్పం చేశారు. సీమను సస్యశ్యామలం చేయాలని కలలు కన్నారు. సీమలో పశువులను బతికించుకోవడానికి రైళ్లలో నీళ్లను తెప్పించిన పరిస్థితి నాడు ఉండేది. వేరుశనగ పంట వేస్తే కనీసం విత్తనాల ఖర్చు కూడా వచ్చేది కాదు. సీమలో ఇలాంటి పరిస్థితిని మార్చాలనే సంకల్పంతో 1999లో హంద్రినీవాను నేనే ప్రారంభించాను. 2025 నాటికి పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చామని' సీఎం చంద్రబాబు అన్నారు. 'శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి కుప్పం మల్లన్న వద్దకు కృష్ణా జలాలను తెచ్చాం. గంగమ్మ కరుణించింది.. కృష్ణమ్మ తరలి వచ్చింది. 2014–19 మధ్య సీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు పెట్టాం. వైసీపీ కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. ఎన్నికల ముందు గేట్లతో సెట్టింగులు వేసి డ్రామాలాడారు. నీళ్లు కూడా బయట నుంచి తెచ్చి వదిలారు. వారు విమానం ఎక్కేలోగానే ఆ నీరు ఇంకిపోయింది. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ దిట్ట. అసాధ్యాలు సుసాధ్యం చేయడంలో ఎన్డీఏ దిట్ట. నేను వెళ్లేలోగా నీరు ఇంకిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతి చెరువుకు నీరిచ్చే బాధ్యత నాది' అని సీఎం హామీ ఇచ్చారు. 'నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ లాంటి పార్టీలకు నీటి విలువ, రైతు సమస్యలు ఎప్పటికీ తెలియవు. 100 రోజుల కార్యాచరణ లక్ష్యంతో రూ.3,850 కోట్లు మంజూరు చేశాం. కాల్వలు వెడల్పు చేశాం. నాలుగు నెలల్లో 40 టీఎంసీల నీరు తెచ్చాం. పది రిజర్వాయర్లను నింపాం. చెరువులను నింపుతున్నాం. సీమ జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పరిశ్రమలకు కూడా నీరు లభిస్తుంది. వచ్చే ఏడాదికి చిత్తూరు చివరి భూములకు కూడా నీరందిస్తాం. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వంశధార–పెన్నా నదుల అనుసంధానం చేయవచ్చు. ఇదే జరిగితే రాయలసీమకే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలకు శాశ్వతంగా కరవు అనేదే ఉండదు. తెలంగాణ ప్రజలు, నేతలు కూడా నదుల అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నీటి నిర్వహణపైనే దృష్టి పెట్టాను. నీరు–మీరు, నీరు–చెట్టు, చెక్ డ్యాములు, సాగు నీటి సంఘాలు, వాటర్ షెడ్లు అంటూ నీటి నిర్వహణ కోసం ప్రయత్నించాను. పరుగెత్తే నీటిని నడిపించాలి... నడిచే నీటిని నిలపాలనే సూత్రంతో పనిచేశాను. కుప్పం సహా సీమలోని ప్రతి చెరువునూ నింపుతాం. చెరువులను నింపితే... వర్షాభావ పరిస్థితులు వచ్చినా తట్టుకోగలం' అని సీఎం అన్నారు. 'రాష్ట్రాభివృద్ధికి యజ్ఞం చేస్తుంటే... కొందరు రాక్షసుల్లా అడుగడుగునా అడ్డుపడుతున్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రతి మంచి పనికీ అడ్డంకులు సృష్టిస్తున్నారు. చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలి. మొన్నటి ఎన్నికల్లో సీమ ప్రజలు 52 సీట్లకు గాను వాళ్లకు ఏడు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చినా వారికి బుద్ధి రాలేదు. ప్రతిపక్షం అని చెప్పుకుంటున్న వైసీపీ విషవృక్షంలా తయారైంది. తన ఉనికి చాటుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే వారి కుట్రలకు కాలం చెల్లింది. ప్రజలు చైతన్యంతో కుట్రలు బద్దలు కొడుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కుప్పంలో తెలుగుదేశాన్నే గెలిపిస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని ప్రయత్నించారు. రప్పా రప్పా రాజకీయం చేస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో రప్పా రప్పా రాజకీయం ఎలా ఉంటుందో... ప్రజలే వారికి చూపించారు. ఎన్ని అడ్డంకులు కల్పించినా... ఇబ్బందులు సృష్టించినా.. అభివృద్ధి చేస్తున్నాం.. సంక్షేమమూ చేపడుతున్నాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 'ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలంతా సంతోషంగా ఉన్నారు. స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకుండా చూస్తాం. వారిని కూడా ఆదుకుంటాం. ఆటో డ్రైవర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ పాలన చేస్తున్నాం. కుప్పానికి 12 పరిశ్రమలు వచ్చాయి. రూ.3908 కోట్లు పెట్టుబడులు, 15600 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 26581 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుంది. ఐ–ఫోన్ ఛాసిస్ ఉత్పత్తి చేసేలా హిందాల్కో సంస్థ యూనిట్టును ప్రారంభించబోతోంది. కుప్పాన్ని ఇతర రాష్ట్రాలకు కనెక్ట్ చేస్తూ పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలోని టెక్నాలజీనంతా కుప్పానికి తెస్తాను' అని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




# కూటమి 15 ఏళ్లు కొనసాగాలి

**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక విజయం తర్వాత జనసేన పార్టీ భవిష్యత్ ప్రయాణంపై ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్పష్టత ఇచ్చారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే దశాబ్దకాలానికి యువ నాయకత్వాన్ని సిద్ధం చేయడమే లక్ష్యంగా కీలక కార్యాచరణను ప్రకటించారు. విశాఖపట్నంలో నిర్వహించిన 'సేనతో సేనాని' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికి సుస్థిర పాలన అందించేందుకు ప్రస్తుత ఎన్డీయే కూటమి కనీసం 15 ఏళ్ల పాటు కొనసాగాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**సామాన్యుడి కోపం నుంచే జనసేన పుట్టింది**

జనసేన పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న స్ఫూర్తిని పవన్ కల్యాణ్ కార్యకర్తలతో పంచుకున్నారు. "ఇది ఏదో కులం, కుటుంబం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు. ఒక సగటు మనిషి గుండెల్లో రగిలే కోపం నుంచి, ఆవేదన నుంచి పుట్టిన పార్టీ జనసేన" అని ఆయన అన్నారు. గడిచిన 11 ఏళ్లలో తన వ్యక్తిగత జీవితాన్ని, సినిమాలను పక్కనపెట్టి కేవలం పార్టీ కోసమే జీవించానని గుర్తుచేసుకున్నారు. సినీ నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని అన్నారు. ఎన్నో అవమానాలు, కష్టనష్టాలు ఎదురైనా సిద్ధాంతాలకు కట్టుబడి నిలబడటం వల్లే చారిత్రక విజయం సాధ్యమైందని, పోటీ చేసిన ప్రతీచోటా గెలిచి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించామని తెలిపారు. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారం, ఏజెన్సీలో గిరిజనుల కష్టాలు తీర్చడం వంటివి తనకు ఆత్మసంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. కేవలం సిద్ధాంతాలపై నమ్మకం ఉన్నవారే నేటికీ తనతో కలిసి నడుస్తున్నారని పవన్ స్పష్టం చేశారు.

**దసరా తర్వాత 'త్రిశూల్'.. నాయకత్వ వికాసమే లక్ష్యం**

పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పవన్ కల్యాణ్ ఒక స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించారు. దసరా పండుగ తర్వాత 'త్రిశూల్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీలోని ప్రతి క్రియాశీల సభ్యుడిని నేరుగా పార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానం చేస్తామని వివరించారు. దీని కోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే పదేళ్లలో యువతను బలమైన నాయకులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, 2030 నాటికి అనేకమంది శక్తివంతమైన నాయకులను రాష్ట్రానికి అందిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న వీరమహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పదవుల్లో వారికి 33 శాతం కేటాయిస్తామని ప్రకటించారు. క్రమశిక్షణ, అంకితభావం, స్థిరత్వం ఉంటే ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని యువతకు పిలుపునిచ్చారు.


విశాఖలో 'సేనతో సేనాని' సభలో పవన్ కల్యాణ్ కీలక ప్రసంగం

**కూటమి పటిష్ఠంగా ఉండాలి**

ప్రస్తుత కూటమి ప్రభుత్వ స్థిరత్వంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మనం బలహీనపడితే రాష్ట్రంలో మళ్లీ అరాచక పాలన వస్తుంది. కాబట్టి ఈ కూటమి చాలా కాలం కొనసాగాలి. రాష్ట్రానికి వచ్చే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం చాలా అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. భాగస్వామ్య పక్షాల మధ్య చిన్న చిన్న సమస్యలు తలెత్తితే వాటిని సామరస్యంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. 2019–24 మధ్య కాలంలో తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా, ఎన్నడూ ప్రధాని లేదా హోంమంత్రి సహాయం కోరలేదని, ఆత్మగౌరవంతోనే నిలబడ్డామని గుర్తుచేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావులేదని, తాను విప్లవ మార్గాన్ని ఎంచుకోలేదని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలంటే వ్యాపారం కాదని, ప్రజాసేవ అని నమ్మి నిస్వార్థంగా పనిచేస్తున్నందునే మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సభ జనసేన శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు, పార్టీ భవిష్యత్ ప్రయాణంపై ఒక స్పష్టమైన మార్గదర్శినిగా నిలిచింది.

## ఆసియా కప్ క్రికెట్ మేనేజర్‌గా ప్రశాంత్

### అభినందించిన డిప్యూటీ సీఎం పవన్

దుబాయ్, అబుదాబిలో సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ–20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్.. విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌ను కలిశారు. తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల డిప్యూటీ సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఇది మనకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

# తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు



**అనకాపల్లి :** తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా ఓ సమవేశాన్ని ఏర్పాటుచేస్తున్నామని, సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు– చేస్తున్నట్టు– ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు– చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించించేందుకు ఏర్పాట్లు– చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

# కుప్పం నియోజకవర్గానికి నీళ్లిచ్చింది జగన్



**తాడేపల్లి :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సక్రమంగా జరగడం లేదని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు గత, ప్రస్తుత విధానాలే కారణమని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో చంద్రబాబు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్లే పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని అంబటి ఆరోపించారు. అంతర్జాతీయ నిపుణులు సైతం ఆయన చేసిన పనులకు తలలు పట్టుకున్నారని అన్నారు. "నిబంధనల ప్రకారం డయాఫ్రం వాల్ 1.5 మీటర్ల వెడల్పుతో, రాతి పొర తగిలేంత లోతు వరకు నిర్మించాలి. కానీ గతంలో కేవలం 0.9 మీటర్ల వెడల్పుతోనే కమీషన్ల కోసం కక్కుర్తిపడి నాసిరకంగా కట్టారు" అని ఆయన విమర్శించారు. ఇప్పుడు కూడా పనులు సరైన పద్ధతిలో జరగడం లేదని దుయ్యబట్టారు. కుప్పం నియోజకవర్గానికి నీళ్లు ఇచ్చింది జగన్ అయితే, ఇప్పుడు చంద్రబాబు ఆ ఘనతను తన ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అంబటి విమర్శించారు. "1989 నుంచి కుప్పం ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబుకు ఎప్పుడూ అక్కడికి నీళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదు. 2024 ఫిబ్రవరిలో జగన్ నీళ్లు ఇస్తే, ఇప్పుడు లైనింగ్ పనుల పేరుతో సీఎం రమేష్ కంపెనీకి డబ్బులు కట్టబెడుతున్నారు" అని ఆయన ఆరోపించారు. ఒకరు చేసిన పనికి మరొకరు పేరు తెచ్చుకోవడంలో చంద్రబాబు ఆరితేరారని ఎద్దేవా చేశారు. మంత్రి రామానాయుడిపైనా అంబటి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన 'రామా నాయుడా లేక డ్రామా నాయుడా?' అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుపై వాస్తవాలు మాట్లాడేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇది సవాలు కాదని, చర్చకు రావాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా



**నెల్లూరు :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ల మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు బెదరదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రశాంతమైన నెల్లూరులో కొంతమంది రౌడీ షీటర్లు అరాచకాలు చేస్తున్నారు అని దుయ్యబట్టారు.. జులై 1న రౌడీ షీటర్లు కూర్చుని నన్ను చంపాలని మాట్లాడుకున్నారు.. మూడు రోజుల ముందు పోలీసులకు వస్తే.. ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదు..? అని నిలదీశారు.. అసలు, నన్ను చంపితే డబ్బు ఎవరు ఇస్తారనేది పోలీసుల విచారణలో తెలియాలన్నారు.. రాజ్యాధికారం కోసం సొంత ఇంట్లో కుటుంబ సభ్యులను చంపే సంప్రదాయం మా ఇంట్లో లేదని వ్యాఖ్యానించారు. రౌడీ షీటర్లు నా తమ్ముడు గిరిధర్ రెడ్డి అనుచరులు అని ఓ మీడియా రాసిందని మండిపడ్డారు.. విద్యార్థి దశలోనే ఎన్నో పోరాటాలు చేశాను. రౌడీలకు, గుండాలకు భయపడనన్న ఆయన.. వైఎస్ జగన్ ని ధిక్కరించి వీధుల్లోకి వచ్చి పోరాటం చేశాను.. 16 నెలలు అధికారాన్ని వదులుకుని టీ–డీపీలో చేరాను. వైస్సార్సీపీకి సవాల్ విసిరుతున్నా.. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. వెనకడుగు వేసిదేలన్నారు.. అసలు, నన్ను చంపితే కోట్లు– రూపాయల డబ్బులు ఇస్తామని ఎవరు చెప్పారో పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడను.. నన్ను హత్య చేస్తామని మాట్లాడిన గుండాలకు మా ఇంట్లో చిన్న పిల్లలు కూడా భయపడరు.. నా చివరి శ్వాస, ఓపిక, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా జీవితంలోనే ఉంటాను అని ప్రకటించారు కోటంరెడ్డి.. వైసీపీతో నాకు తీవ్రంగా విబేధాలు ఉన్నాయి.. వాళ్ల సోషల్ మీడియా నా మీద విషం చిమ్ముతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతుంటే.. ఒక్కరికి కూడా నేను నష్టం కల్గించలేదన్న ఆయన.. అసలు, వైస్సార్సీపీ నేతలు నన్ను ఎందుకు గెలుకుతున్నారు..? అని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి నా గన్‌మెన్‌లను తొలగించారని గుర్తుచేశారు. పోలీసులు ఎక్కడా వైఫల్యం చెందలేదు.. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు.. పోలీసులు కఠినంగా వ్యవహరించడం వల్లే నిందితులు జైల్లులో ఉన్నారని తెలిపారు.. ఇక, వీడియోలో మాట్లాడిన ఒకరిద్దరు వ్యక్తులు నాకు తెలుసని పేర్కొన్నారు.. నా హత్యకు ఇచ్చిన సుపారీ ఎంత అనేది పోలీసులే తేల్చాలన్నారు.

**కోటంరెడ్డి హత్యకు కుట్ర.. లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిపై దాడి చేసేందుకు జరిగిన కుట్ర వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ కుట్ర చేసిందెవరు? ఆ కుట్ర వెనుక ఉన్నది ఎవరు? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కోటంరెడ్డి హత్య కుట్ర వీడియోపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వీడియోలో ఉన్న వారిలో ఒకరు ప్రస్తుతం జైలులో ఉండగా.. మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు– సమాచారం అందుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకి కుట్రపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వీడియోలో ఉన్నది రౌడీషీటర్ శ్రీకాంత్ ముఖ్య అనుచరుడు జగదీశ్, మహేశ్, వినీత్, జకీర్, రాజశేఖర్ రెడ్డిగా గుర్తించారు. వారంతా పాత నేరస్థులు అని నిర్ధారించారు. గతంలో పలు నేరాలకి పాల్పడినట్లు– పోలీసులు వెల్లడించారు. జగదీశ్ ఇటీవల అరెస్ట్ అయ్యి, గంజాయి కేసులో రిమాండ్‌లో ఉన్నాడు. మిగిలిన నలుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న అంశం, కుట్ర వెనుక ఎవరున్నారనే వాటిపై పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉంటే.. ఈ వీడియో వైరల్ అవడంతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది.

సమయం | www.epaper.samayamdaily.net

# వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రోషన్ గైక్వాడ్...






**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** వరంగల్ నగరానికి చెందిన రోషన్ గైక్వాడ్ s/o కైలాష్ గైక్వాడ్ ను వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమిస్తూ నేషనల్ హెడ్ IYC సోషల్ మీడియా శ్రీ మంజు జైన్ ఉత్తర్వులు జారీ చేశారు .గతంలో రోషన్ గైక్వాడ్ యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జిగా పని చేశారు. 2023 శాసన సభ మరియు 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపునకు తనవంతు పాత్ర పోషించి ఎం. ఎల్. ఏ మరియు ఎం.పి గెలుపునకు సహకారం అందించారు.తన సేవలను పార్టీ గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చిన నేషనల్ హెడ్ IYC సోషల్ మీడియా శ్రీ మంజు జైన్ గారికి మరియు నాకు ఈ పదవి రావడానికి సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారికి, పిసిసి సభ్యులు బత్తినీ శ్రీనివాస్ రావు గారికి, మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు గారికి, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత.

### వరంగల్ నగరం 33వ డివిజన్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో





**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** గౌరవ దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి శ్రీ కొండ సురేఖ మురళీధర్ రావు గార్ల ఆదేశానుసారం 33 వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ గారి ఆధ్వర్యంలో మరియు శివ నాగేంద్ర నగర్ అభివృద్ధి కమిటీ సారాద్యంలో ఆర్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి గారి కోఆర్డినేషన్తో ఈరోజు శివ నాగేంద్ర నగర్ ఎస్ ఆర్ ఆర్ తోట చిన్న బ్రిడ్జి ఏరియాలో రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటించడం జరిగింది ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ పాలకవర్గము కార్యవర్గము మరియు డివిజన్ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# పర్వతగిరి ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో టై బెల్ట్ ఐడి కార్డుల పంపిణీ..



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..** : ఈరోజు స్థానిక పర్వతగిరి మండల కేంద్రంలోని. ప్రాథమిక పాఠశాలలో టై, బెల్ట్ ,ఐడి కార్డ్ ను దాతల సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి లింగారెడ్డి గారు మాట్లాడుతూ దాతలైన పిన్నింటి నవీన్ కుమార్ గారిని అభినందించారు. ఇలాంటి దాతల వలన సమాజంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు దాతల సహకారంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నవీన్ కుమార్ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి మరియు ఉపాధ్యాయులు లలితాదేవి సుభాషిని రామస్వామి నవీన్ కుమార్ ప్రసాద్ కిషన్ మరియు సబ్ స్టాప్ వంశీ పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, ఆగస్టు 30 : ( సమయం న్యూస్ )** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు ఇవ్వాల్సిన 25 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో ఆగస్టు 31 నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ఆస్పత్రులు ప్రకటించి , వారాలు గడిచినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వర్షాలు, వరదలు, మేటవేసిన పారిశుద్ధ్యం వలన ఈగలు, దోమలు, ప్రబలి ప్రజలు డెంగీ జ్వరాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతే పేదలకు దిక్కు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలలో మందులు లేవన్నారు. రోగులు వెళితే వైద్యులు మందులు రాస్తున్నారని, ప్రజలు బయట కొనుగోలు చేయాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని, ప్రాథమిక బస్తి, పల్లె దవాఖానాలకు మందులు సరఫరా చేయాలని నున్నా డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

# రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండా కు చెందిన భూక్యా బాలు నాయక్ అనే రైతు తనకు ఉన్న భూమి లో పత్తి పంట సాగు చేస్తున్నారు గత నెల రోజులు గా యూరియా దొరకకపోవడంతో మనోవేదన గురై ఆత్మహత్య ప్రయత్నం చేయగా తన భార్య, గ్రామస్తులు కలిసి ఆపారు తన గోడు దయన్నకి తెలియాలని దయన్న రావాలని లేనిపక్షంలో తాను ఆత్మ హత్య చేసుకుంటానని అనగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు తక్షణమే రైతు వ్యవసాయ పంట వద్దకు వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:వ్యవసాయ క్షేత్రానికి కి వెళ్లి రైతు దీన స్థితి కి చలించి వరంగల్ కలెక్టర్ గారికి ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే రైతులకు యూరియా ఇవ్వాల్సిందిగా కోరారు.ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారనికెసిఆర్ గారి హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ రోజు యూరియా దొరకక తన పంటపొలాన్ని నాశనం చేసుకునే పరిస్థితి వచ్చింది.ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది.ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది.నాడు కెసిఆర్ గారి హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు.రైతులకోసం నాడు కెసిఆర్ గారు కరెంట్ కోతలు లేకుండా, సాగునీరు సమస్యలు రాకుండా ఎరువుల కొరత లేకుండా చేస్తే ఈ దూర్మార్గపు ప్రభుత్వం అన్నింట్లో ముందు చూపు లేక బంగారు తెలంగాణగా ఉన్న రాష్ట్రాన్ని కనీసం బతుకుదెరువు కూడా లేకుండా చేస్తుంది.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి సాగునీరు అందక మరియు యూరియా కొరతతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో నర్సంపేట వజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు, పర్వతగిరి మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు , సొసైటీ చైర్మన్ ఎం . మనోజ్ గౌడ్ , మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు , కాటోజ్ రాజు , కరిమిక్ల మోహన్ రావు , మాజీ సర్పంచ్లు, ఏర్పుల శ్రీనివాస్,అమడగని రాజు,బానోత్ వెంకన్న,ఉప సర్పంచ్ ధర్సోజ్ దేవేందర్ చారి,భూక్యా వీరన్న మండల నాయకులు జీడీ గట్టయ్య, జీడీ ప్రసాద్, దబ్బేట నరేష్, చిన్నపెల్లి అజయ్ సోషల్ మీడియా నాయకులు రైతులు ఉన్నారు.



# ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వీర్యపరిచేందుకే ఆర్టికల్ 130 సవరణ

- రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం
- ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలు
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



తొలుత రాష్ట్ర కమిటీ సమావేశం ఇటీవల వృద్ధాప్యం అనారోగ్యంతో మరణించిన సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి , యంసిపిఐ(యు) నాయకులు కామ్రేడ్ మొద్దు సదానందం, ఆకారపు మల్లయ్య గార్లు అనారోగ్యంతో మరణించిన వారికి సమావేశం ఘనంగా నివాళులు అర్పించింది.అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి గారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రజా సమస్యలను ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రతిపక్షంలో ఉన్న పార్టీల ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 130కి సవరణ తీసుకువచ్చారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు అండగా క్షేత్రస్థాయిలో ఉద్యమాల నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం కామ్రేడ్ ఎం రమేష్ అధ్యక్షతన స్థానిక మియాపూర్ లోని తాండ్ర రామచంద్రయ్య భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన 18 సంవత్సరాల నిండిన భారత పౌరుల ఓటు హక్కును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రమే లిస్టుల్లో ఉంచి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను తొలగించి అడ్డదారిన తమ అధికార ప్రాబల్యాన్ని నియంతృత్వాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ క్రమంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ సైతం తమకు అనుకూలంగా మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ బీహార్లో 65 లక్షల ఓట్ల తొలగింపు అని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని మార్చి వేసే విధంగా చట్ట సవరణలకు పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగానే రాజ్యాంగంలోని 130 ఆర్టికల్ సవరణకు పూనుకున్నారని మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తే అంతే స్థాయిలో ఉవ్వెత్తున ఉద్యమాలు లేస్తాయని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని 2014లో హామీ ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మద్దతు ధర చట్టం చేయకపోవడం అన్యాయమైతే మరోవైపు విదేశీ పత్తి దిగుమతులపై 11% సుంకాన్ని ఎత్తివేయడం పత్తి రైతులపై పిడుగులు వేసినట్లు అయిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు గత పది ఏళ్ల కాలంలో మూడంతలు పెరిగిన శ్రమజీవుల వేతనం మాత్రం పెరగటం లేదని కానీ పెట్టుబడుదారుల ఆస్తులు మాత్రం అనేక రెట్టింపులు పెరిగాయని మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో పేదల కోసం పనిచేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తూ దేశ సంపదను వారికే కట్టబెడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో నియంతృత్వ మతోన్మాద మోడీ పాలనకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నిర్మించాలని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేస్తామని ఆశ కల్పించి కేవలం కొన్ని హామీలను మాత్రమే అరాకొర అమలు చేసి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ అధికార పబ్బం గడుపుతున్నదని రాష్ట్ర ప్రజలు ఎంతో నిరాశతో ఉన్నారని ఇప్పటికైనా ప్రజల సమస్యలను విస్మరించకుండా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అధిక వర్షాలతో నష్టపోయిన బాధిత ప్రజానీకాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లపు ఉపేందర్ రెడ్డి కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి వరికుప్పల వెంకన్న, వనం సుధాకర్,వి. తుకారాం నాయక్,ఎన్ రెడ్డి హంసారెడ్డి పెద్దారపు రమేష్,మంద రవి తుడుం అనిల్ కుమార్ నాగెల్లి కొమురయ్య కంచ వెంకన్న కర్ర రాజిరెడ్డి వంగల రాధసుధ తాండ్ర కళావతి, కుసుంభ బాబూరావు, అంగడి పుష్ప , గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి,పల్లె మురళి, పి. భాగ్యమ్మ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం



**వెల్దుర్తి ఆగస్టు 30,( సమయం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా మార్పులు తీసుకొస్తున్న విషయం చాలా హర్షించదగిన అంశం అని ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం అన్నారు. ఎస్జీటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల పట్ల అధికారం చేపట్టినప్పటి నుండి 11,000 మంది ఉపాధ్యాయులను డీఎస్సీ ప్రక్రియ ద్వారా నియమించడం జరిగిందని, అదేవిధంగా 12 సంవత్సరాలుగా బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులందరికీ బదిలీలు కల్పించి వారి ఇబ్బందుల నుండి దూరం చేసిన విషయం ఎల్లప్పుడూ గుర్తుండేలా చేసిన విషయాన్ని మరువలేనిదన్నారు.కేవలం బదిలీలే కాకుండా అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులందరికీ ఎన్నడూ లేని విధంగా ఒకే సంవత్సరంలో రెండుసార్లు పదోన్నతులు కల్పిస్తూ ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందించిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పదోన్నతులు జరుగుతున్న క్రమంలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా ప్రాథమిక విద్య వ్యవస్థకు సేవలందించి, ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో ఈనెల 26 వరకు పనిచేసి అర్హత కలిగిన వివిధ కేటగిరిల్లో పదోన్నతి పొంది ప్రాథమిక పాఠశాలను వదిలి వెళ్ళటం జరిగిందని, మరి ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు నష్టం కాకుండా వీరి స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# గ్రేటర్ హైదరాబాద్ జోన్ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 30(సమయం న్యూస్) :** ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం లక్డికాపూల్ లోని బి. ఆర్. అంబేద్కర్ రిసోర్స్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనరల్ సెక్రటరీ థామస్ రెడ్డిగా హాజరు కాగా, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో థామస్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు రావలసిన 2021 వేతన సవరణ ఇవ్వాలని, ఆర్టీసీలో యూనియన్ ల పునరుద్ధరణ వెంటనే చెయ్యాలని మరియు అసంపూర్తిగా మిగిలిపోయిన విలీన ప్రక్రియపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి సమావేశానికి హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ రీజియన్ల నుండి ముఖ్యనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సమావేశంలో పని భారంతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, అపరిష్కృతంగా ఉన్నటువంటి ఆర్థిక సమస్యలు, ఆర్టీసీ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిరాసక్త వైఖరి, యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మరియు కార్మిక సమస్యలపై బలమైన పోరాటానికి యూనియన్ స్థాయి కమిటీల నిర్మాణం గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో క్రింద పేర్కొన్న ముఖ్య తీర్మానాలు చేయడం జరిగింది.

1). కార్మిక సమస్యలపై రాష్ట్రవ్యాప్త పోరాటాలు చేయాలని

2). ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గా జేఏసీ ఏర్పాటుకు కృషి చేయాలని.

3). అన్ని స్థాయి కమిటీలను వెంటనే పునర్నిర్మాణం చేయాలని.



4). అన్ని కమిటీలలో పనిచేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని.

5). ఆర్టీసీలో థర్డ్ పార్టీ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని.

6). కన్సాల్డేటెడ్ పేరు మీద నియామకాలను ఆపివేయాలని.

7). ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు మరియు నిర్వహణ ఆర్టీసీని చెయ్యాలని.

8). ప్రతినెల సిబ్బంది రిటైర్ అవుతున్నా, నియామకాలు చేపట్టకుండా పెంచిన పనిభారాన్ని కార్మిక చట్టాల ప్రకారం సవరించాలి.

9). హైదరాబాద్ నుండి కరీంనగర్ కు వర్క్ షాప్ ల తరలింపును తక్షణం విరమించుకోవాలని తీర్మానం చేసినారు.

ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కమిటీ సంపత్ జోనల్ ప్రెసిడెంట్ గా, సుశీల్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరియుR.N.రెడ్డి జోనల్ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. హైదరాబాద్ రీజనల్ కమిటీ .శ్రీనివాస్ ప్రెసిడెంట్ గా, శంకర్ నాయక్ రాథోడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, రవినాథ్ రీజినల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సికింద్రాబాద్ రీజినల్ కమిటీ గోపు శ్రీనివాస్, ప్రెసిడెంట్ గా, అశోక్ కుమార్ రీజనల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం ఇకపై అన్ని జిల్లాలలో కమిటీల పునర్నిర్మాణానికి అతి తొందరలో సమావేశాలు నిర్వహించి కమిటీ నియామకాల కోసం వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ముఖ్య సలహాదారు బోయపల్లి యాదయ్య గారు, రాష్ట్ర కార్యదర్శులు రవికుమార్,.అలీ మరియు శ్రీ.సత్తయ్య గౌడ్ మరియు ఇంకా అనేకమంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న యూరియా సంక్షోభం

## ● మండల కేంద్రాల్లో బారులు తీస్తున్న రైతులు




**వెల్దుర్తి ఆగస్టు 30, ( సమయం న్యూస్ ):** రాష్ట్రంలో యూరియా సంక్షోభం ఇంకా కొనసాగుతుంది. రైతులు పొలం పనులు వదిలిపెట్టి తమ కుటుంబ సభ్యులతో కలిసి తెల్లవారుజామునే మండల కేంద్రాలకు చేరుకుంటున్నారు. క్యూ లైన్ లలో ఆధార్ కార్డులు, పాస్ బుక్ లో పెట్టి పడి కాపులు కాస్తున్నారు. అని రాష్ట్ర ప్రభుత్వంపై మెదక్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ మండిపడ్డారు. గత పది సంవత్సరాల కాలంలో ఏనాడు ఒక్క రైతు కూడా యూరియా కోసం రోడ్ ఎక్కలేదని , ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డప్పటినుండి రైతులకు తీవ్ర ఇబ్బందులను పెడుతుందని ఆయన అన్నారు. వానలను సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో రైతులుఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నారని ఆయన అన్నారు. శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలో పిఎసిఎస్ కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు అని ఉదయం 7 గంటల నుండి కేంద్రం వద్దకు వచ్చి తిండి తిప్ప లేక ఇబ్బందులు పడుతున్నారని , ఒకవైపు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు యూరియా కొరతలేదు అనటం విడ్డూరమని ఒకవేళ యూరియా కొరత లేకపోతే ఈ రాస్తారోకోలు, ఈ ధర్నాలు ఎందుకని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే నియోజవర్గ రైతులు రోడ్డుమీదకు రాకుండా సకాలంలో యూరియాను అందించాలని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు రైతులు మీకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

# ఉర్దూ జర్నలిస్టులకు 100 కంప్యూటర్లు

## ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహిర్ బీన్ హమాస్.



**హైదరాబాద్ ఆగస్ట్30( సమయం న్యూస్).:** ఉర్దూ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి 100 కంప్యూటర్లు సమకూర్చడానికి, వెనుకబడిన తరగతులు మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంగీకరించారని ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దన్ తెలిపారు.తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాదులో నిర్వహిస్తున్న ఉర్దూ జర్నలిస్టుల పునఃచరణ తరగతుల ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో రాష్ట్ర జర్నలిస్టులకు ముఖ్యంగా ఉర్దూ జర్నలిస్టుల నైపుణ్యాన్ని పెంచే విధంగా ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఉర్దూ జర్నలిస్టుల కోసం ఉర్దూ అకాడమీ ద్వారా సహాయం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మాతృభాషకు తగినంత ప్రేరణ, ఆదరణ ఇవ్వాలని అన్నారు. యూరప్ ఖండంలోని ఫ్రెంచ్, జర్మనీ, క్యూబా, ఇటలీ దేశాల ప్రజలు ప్రభుత్వం వారి మాతృభాషలో అన్ని కార్యకలాపాలు చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్ర అధికారిక భాషలైన తెలుగు, ఉర్దూ భాషలకు మనమంతా ప్రాధాన్యత నిచ్చి అన్ని కార్యకలాపాలు మాతృభాషలోనే చేయాలని తెలిపారు. మీడియా అకాడమీ జిల్లాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని, ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, సిద్ధిపేట, వరంగల్ జిల్లాలలో తరగతులు నిర్వహించామని, హైదరాబాద్ మీడియా అకాడమీ ఆడిటోరియంలో మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల జర్నలిస్టులకు, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్, 3వ తేదీన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫ్యాక్ట్ చెక్, సైబర్ నేరాలపై ప్రత్యేక వర్క్ షాప్ అకాడమీ నిర్వహిస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రముఖ ఉర్దూ జర్నలిస్ట్ మాజీద్ మాట్లాడుతూ, జర్నలిస్టులు ఆధునిక టెక్నాలజీని నేర్చుకుంటూ తమ రిపోర్టింగ్లో మెలుకువలు పెంచుకోవాలని అన్నారు. పాత తరంలో జర్నలిస్టు అంటే నిజం తెలిపేవాడు అనే అభిప్రాయము ఉండేదని మెల్లమెల్లగా అది పల్చబడుతున్నదని అన్నారు.కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల నిరసన కార్యక్రముపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



**నిజామాబాద్ ఆగస్టు30( సమయం న్యూస్).:** నిజామాబాద్ జిల్లా , ఎంప్లాయిస్ JAC నిజామాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, ఉద్యోగుల సమస్యలపై ... ఎంప్లాయిస్ JAC రాష్ట్ర కమిటీ విడుదల చేసిన కార్యాచరణకు అనుగుణంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉద్యమ కార్యచరణ మరియు నిరసన కార్యక్రమాల వివరాలను తెలియజేసి, వినతిపత్రం అందజేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ నాశెట్టి సుమన్ కుమార్ గారు, కో చైర్మన్లు L.రమణ రెడ్డి గారు, ధర్మేందర్ గారు,వైస్ చైర్మన్లు నేతికుంట శేఖర్ గారు, ప్రశాంత్ గారు, రమణాచారి, గారు, జమీల్ ఉల్లా గారు, ఫైనాన్స్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు చిట్టి నారాయణరెడ్డి,పోల శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, మాణిక్యం, మంగమ్మ, శ్రీవేణి, గీతారెడ్డి,సునీల్, స్వామి, శ్రీనివాస్, రమేష్ తదితరులు హాజరైనారు.

# చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**నిజామాబాద్, ఆగస్టు 30( సమయం న్యూస్).** ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆనుకుని దిగువన గల పోచంపాడ్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తి కోసం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గంబూషియా చేప పిల్లలను పెంచుతున్న ఫిష్ పాండ్స్ ను సందర్శించారు. గంబూషియా చేప పిల్లలను పెద్ద సంఖ్యలో పెంచాలని, దోమలు వృద్ధి చెందకుండా మురుగు నీటి కాల్వలు, నిలువ నీటి గుంతలలో ఈ చేప పిల్లలను వదలాలని కలెక్టర్ సూచించారు. ముందుగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలలో గంబూషియా చేప పిల్లలను వదలాలని, అనంతరం బోధన్ భీమ్గల్ మున్సిపాలిటీలలో కూడా వదిలేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, పూర్తి లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి జరిగేలా చూడాలని, ఉత్పత్తి కేంద్రంలో పైప్ లైన్ లు, ఇతర మరమ్మత్తు పనులు వెంటనే చేయించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ ప్రసాద్ కు కలెక్టర్ సూచించారు.



**పరిగి, ఆగస్టు 30,(సమయం న్యూస్) :** ఎస్పీ నారాయణ రెడ్డి మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధి లోని పరిగి పి జే ఒకేషనల్ కాలేజీ పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు సమక్షంలో అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. మహిళ పై జరుగుతున్న నేరాలు. నిర్భయ చట్టం, 100డయాల్, "షీ" టీమ్ నం -181, సీసీ కేమెరాలు,బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం వివిధ అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రహిమున్ నిస, అద్యాపక బృందం, విద్యార్థినిలు, మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.



**వికారాబాద్, ఆగస్టు 30: (సమయం న్యూస్) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్ లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆదివారం కలెక్టరేట్ గణేశుడి నిమజ్జనం చేయుచున్న సందర్భంగా గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాదాలను ఉద్యోగులకు వడ్డించారు.



**వికారాబాద్ జిల్లా: కొడంగల్ ఆగస్టు, 30(సమయం న్యూస్) :** ముసాయిదా ఓటర్ల జాబితాపై కొడంగల్ ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ ఉషశ్రీ సమావేశం నిర్వహించారు. కొడంగల్ మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని కోరారు. సమావేశంలో ఎంపీవో జైపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాల కృష్ణ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నందారం ప్రశాంత్, సత్యనారాయణ రెడ్డి, ఇందనూర్ బషీర్, డాక్టర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం.

● మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**హైదరాబాద్ ఆగస్ట్30( సమయం న్యూస్).:** తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి అధ్యక్షతన , తన ఛాంబర్ లో బిజినెస్ అడ్వైసరి కమిటీ ( BAC) , సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూధనా చారి, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, నెల్లికంటి సత్యం , తెలంగాణ లెజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు . తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలు ఆలస్యం చేస్తే ప్రాణాంతకం

● డాక్టర్ అన్నపూర్ణ డిస్టిక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గజ్వేల్.



**సమయం న్యూస్ గజ్వేల్ ఆగస్టు 30 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ .చిల్డ్రన్స్ వార్డులోనూ జనరల్ వార్డులోను అడ్మిట్ అయి ఉన్న జ్వరంతో కూడుకున్న అనుమానిత డెంగ్యూ ఫీవర్ కేసులను పరామర్శించడం జరిగింది. ఒక్కొక్కరిని వారి యొక్క ఆరోగ్య పరిస్థితినీ రిపోర్ట్స్ తెప్పించి చూసి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వారి ఉద్దేశించి మాట్లాడుతూవర్షాకాలంలో నీటిని కాచి చల్లార్చి తాగాలని ఇంటిని చుట్టుముట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఇంటిముందు ,ఇంటి వెనుక మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని ఇంట్లోకి దోమలు రాకుండా ఇంటి దర్వాదాలకు, కిటికీలకు, జాలీలు అమర్చుకోవాలని నిద్రిస్తున్న సమయంలో గుడ్ నైట్, ఆల్ అవుట్ వాడుకోని దోమల నుండి రక్షించుకోవాలని లేదంటే విషపూరితమైన జ్వరముతో కూడిన డెంగ్యూ ,మలేరియా, చికెన్ గునియా, ఫైలేరియా, లాంటి వ్యాధులతో ప్రమాదం పొంచి ఉందని సూచించినారు. వీరి వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మహారాజ్ భాను హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్



**పటాన్ చెరు, ఆగస్టు 30,(సమయం) :** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ వినాయక మండపాలను ముఖ్యఅతిథిగా హాజరై మాదిరి పృథ్వీరాజ్ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. బిహెచ్ఎల్ టౌన్షిప్‌లో బిహెచ్ఈఎల్ కార్మికులు శ్రద్ధతో నిర్వహించిన గణనాథుని అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొని భక్తులతో పాటు అన్న ప్రసాద్ అన్న స్వీకరించారు. అలాగే పటాన్ చెరు పట్టణంలోని నందన్ ప్రైడ్, సాయి గణేష్ కాలనీ, బృందావన్ కాలనీ, ఆల్విన్ కాలనీ, ఎండిఆర్ హెూమ్స్, గోనెమ్మబస్తి, వాటర్ ట్యాంక్, శాంతినగర్, శ్రీనగర్, శ్రీరామ్ నగర్ కాలనీ తదితర వినాయక మండపాలను సందర్శించి భక్తులతో కలసి అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అన్నదానం మహాదానమని ,వినాయకుని ఆశీస్సులతో ఈ పుణ్యకార్యంలో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సుఖశాంతులతో, ఆరోగ్యం కలగాలని గణనాథుని ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు. భక్తులు ఈ సందర్భంలో పృథ్వీరాజ్ ని సత్కరించి, కార్యక్రమంలో పాల్గొనడంపై ఆనందం వ్యక్తం చేశారు.

# వాగుకు వేసిన కంచె నిర్లక్ష్యం - ప్రయాణికుడు గాయాలు



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 30(సమయం)** :జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నారం - జంగంపేట మధ్య భారీ వర్షాల కారణంగా రాయుని చెరువు అలుగు రావడంతో జంగంపేట రహదారి మూసివేసిన సంగతి విధితమే. వాగు ప్రవాహం తగ్గడంతో ప్రయాణాలు మొదలయ్యాయి. రహదారి పై ముళ్లకంచెలు వేసి వదిలేయడం ప్రమాదానికి దారితీసింది. రాత్రి వేళ చీకట్లో రహదారి మీద స్పష్టంగా కనిపించని ఆ కంచెల్లోకి అటుగా వెళ్తున్న ఒక గుర్తు తెలియని ప్రయాణికుడు చిక్కుకొని తీవ్ర గాయాలు పొందాడు. స్థానికులు అతనిని లేపి ఆసుపత్రికి పంపించారు. ఈ ఘటనపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఇలాంటి ప్రమాదకర కంచెలు నిర్లక్ష్యంగా వదిలేయడం ప్రాణాలకు ముప్పని వారు తెలిపారు. సంబంధిత అధికారులు ప్రజా భద్రతను పరిగణలోకి తీసుకొని ముళ్ల కంచెను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అంకిత భావంతో,మానవత్వ కోనంలో అధికారులు పనిచేయాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్, ఆగస్టు 30:(సమయం న్యూస్) :** శనివారం ప్రభుత్వ కళాశాలు, పాఠశాల భవనాల మరమ్మత్తు పనుల పురోగతిపై కళాశాల ప్రిన్సిపాల్ లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సెప్టెంబర్ 30 తేదీ లోపు మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు అనే ఉద్దేశంతో భవనాల మ-రమ్మతుల నిమిత్తం నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు వేగవంతం కాకపోవడం గల కారణాలను కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు కళాశాలల్లో మరమ్మత్తు పనులతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. భవనాల పైకప్పులో లీకేజీలు ఉన్నట్లయితే సత్వరమే మరమ్మతులు చేపట్టాలని అధికారుల సూచించారు. జిల్లాలో పూర్తిగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తులకు అంచనాలతో నివేదిక రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్ళినప్పుడు భవనాల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి తదనుగుణంగా పనులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డి ని వివాదాల్లోకి లాగితే చట్టపరమైన చర్యలు



**సమయం న్యూస్ గజ్వేల్ ఆగస్టు 30:**గజ్వేల్ పరిధిలో నర్సారెడ్డికి ఒక ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తులు, స్థలాలు లేవని, ఒకవేళ ఉన్నట్టుగా నిరూపిస్తే వారికి బహుమతిగా ఇస్తామని స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ లు లేరు. బిజెపి నాయకులకు ఎంపీ ఎమ్మెల్సీ ప్రజాప్రతినిధులుగా ఉండి. కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో ఉండి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం ఒకటే పనిగా పెట్టుకోవడం జరిగింది వీళ్ళ పరిస్థితి చూస్తుంటే కొత్త బిచ్చగాళ్ల లెక ప్రవర్తిస్తున్నారు. ముఖ్యంగా కబ్జాదారులంతా బిజెపి టీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు ఈ విషయంలో బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిజెపి నుంచి ఎంపీ రఘునందన్ రావు ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని తీసుకొని వస్తే మా నాయకుడు నర్సారెడ్డి కూడా వస్తారు అందరం కలిసి కాలువలకు అడ్డం గా ఉన్న అక్రమ కట్టడాలను తొలగింపుకు ప్రభుత్వం ఉన్నతాధికారులను కలిసి అక్కమార్కులపై ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేద్దా అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు మండల బాధ్యుడు సుఖేందర్ రెడ్డి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి వహీద్ యాదగిరి కొండ పోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్ పిఎసిఎస్ డైరెక్టర్ బాల్ రెడ్డి నాయకులు గుంటుకు శ్రీను గాడిపల్లి శ్రీను కొండల్ రెడ్డి ఉడెం శ్రీనివాస్ రెడ్డి జహంగీర్ ప్రేమ్ సమీర్ అఫ్రోజ్ కొడకండ్ల బాలు అమ్దీపూర్ బాలు సబ్బని నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మున్సిపల్ కమిషనర్



**వికారాబాద్ జిల్లా:కొడంగల్,ఆగస్టు 30:(సమయం న్యూస్):** శనివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలో చేపడుతున్న వివిధ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించిన క్రమంలో భవన , టాయిలెట్స్ మరమ్మత్తు పనులతో పాటు కంప్యూటర్ గదికి సంబంధించి ఎర్తింగ్ పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భవన గదుల్లో లీకేజీలు,విరిగిపోయిన తలు పులు,కిటికీల పనులను కూడా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. తదనంతరం నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనంలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్ని పనులు నాణ్యతతో కూడుకొని ఉండాలని కాంట్రాక్టర్ కు సూచించారు. కలెక్టర్ తో పాటు మండల తహసిల్దార్ దీపక్ శ్యామ్సన్ , మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, డిఇ సాజిద్,ఎఇ నవీన్ కుమార్ లు ఉన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని - తిప్పలు

- జిన్నారంలో గంటల తరబడి లైన్ లో రైతుల నిరీక్షణ



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 30,(సమయం) :** సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో రైతులకు యూరియా కోసం తిప్పలు తప్పడం లేదు. జిన్నారం మండలంలో రైతులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు సకాలంలో కురవడంతో పంటలకు ప్రస్తుతం యూరియా వేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో మందుల దుకాణం వద్ద గంటల తరబడి క్యూలైన్లలో నిలవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఈ సమయంలో వరి పంటకు యూరియా మందు వాడకపోతే దిగుబడి తగ్గిపోతుందని రైతులు అంటున్నారు. మందుల దుకాణాలలో ఇదే సరైన సమయంగా భావించి అధిక ధరకు యూరియాను విక్రయిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 266 రూపాయలు బిల్లు రాసి 300 రూపాయలు తీసుకుంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణమే యూరియాను అందుబాటులోకి తేవాలని రైతులు కోరుకుంటున్నాను. లేకపోతే పంటలు నష్టపోవడంతో పాటు రైతులు ఆర్థికంగా మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని వారు అంటున్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన జిన్నారం నాయకులు



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 30,(సమయం) :**సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఏర్పడిన జిన్నారం మున్సిపాలిటీకి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ తిరుపతి కి శనివారం జిన్నారం బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామంలోని వివిధ సమస్యలను వారికి వివరించారు. దీనికి స్పందించిన కమిషనర్ తిరుపతి త్వరలోనే గ్రామ పరిధిలో గల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ లో సమస్యలు అధికంగా ఉన్నాయని, త్వరలోనే సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, అంతిరెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి,వంగేటి ప్రతాప్ రెడ్డి, రాజి రెడ్డి, పుట్టి భాస్కర్, కోరబోయిన నరేష్, కోటేష్ గౌడ్, ఎనగండ్ల నరేష్ గౌడ్, విష్ణుమూర్తి చారి, శ్రీనివాస్ గౌడ్, పల్నాటి భాస్కర్, పూడూరు సుధాకర్, యాదిరెడ్డి, రంగారెడ్డి ,రమేష్, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- మాదారం గ్రామంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య పర్యటన
- పలు రకాల పనుల పరిశీలన





**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 30(సమయం):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి మొక్కల పంపిణీ చేసి ప్రజలను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి వద్ద పచ్చదనం పెంచితే వాతావరణ కాలుష్యం తగ్గి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని సూచించారు. మాదారం గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిపై సమాచారం సేకరించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సకాలంలో సౌకర్యాలు అందేలా అధికారులను ఆదేశించారు.వరుసగా కురుస్తున్న బారీ వర్షాల కారణంగా వావిలాల ఆర్ అండ్ బి రోడ్డులో, ఎల్లమ్మ గుడి సమీపంలో గుంతలు ఏర్పడి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని కమిషనర్ గారు స్వయంగా పరిశీలించారు. సమస్యను గుర్తించిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుని రహదారిపై 40 ఎంఎం కంకర మిక్స్ వేయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ప్రజల సమస్యల పరిష్కారంలో మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నవీన్, బలరాం తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుల ఉద్యమాలు , బీసీలలో కొరవడిన చైతన్యం వల్లనే బీఎస్పీ బలహీనం

- బహుజన సమాజ్ పార్టీ ( బీఎస్పీ ) రాష్ట్ర కార్యదర్శి మట్టే గురుమూర్తి
- ( సమయం ఇంటర్వ్యూలో....)



**ఖమ్మం , ఆగస్టు 30 :**దశాబ్దాల క్రితం ఒకానొక దశలో అధికారంలో వస్తుంది ఏమో ... అన్నట్టుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం కలిగించిన బహుజన్ సమాజ్ పార్టీ ( బీఎస్పీ ) .... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల ఉద్యమాలు , బీసీలలో కొరవడిన రాజకీయ చైతన్యం ఫలితంగా పార్టీ బలహీనంగా తయారైందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మట్టే గురుమూర్తి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయం ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇంటర్వ్యూలో బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణం , వైఫల్యాల గురించి మాట్లాడారు. తెలుగుదేశం , కాంగ్రెస్ పార్టీ లకు కేవలం ఒక సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు గా బి ఎస్.పి కూడా ఒకే కులానికి పరిమితంగా మారిందని వస్తున్న ఆరోపణలకు స్పందిస్తూ.... బీఎస్పీ పుట్టుక గాని ఆ పార్టీ పేరులో గాని గమనిస్తే బహుజన్ సమాజ్ పార్టీ అనేది స్పష్టం అవుతుందన్నారు. ప్రస్తుతం తమ పార్టీ రాష్ట్రంలో స్తబ్దంగా ఉన్నదని అంగీకరిస్తూనే కొన్ని జిల్లాలలో నిర్మాణపరంగా చాలా బలంగా ఉందని పేర్కొన్నారు. కుల సంఘాలు , వాటి ఉద్యమాలు ఫలితంగా ఎస్సీలు విడిపోయి ఉండటం , ఉన్న బీసీ సంఘాల లో నాయకత్వం మెజార్టీ వర్గం పాల కుల చెంచాలుగా తయారవడం కారణంగా .... ఉత్తరాది రాష్ట్రాలలో బలంగా తయారైన బీఎస్పీ ఇక్కడ బలహీనంగా తయారు కావడం జరిగింది. పైగా తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నిర్వాకంతో గ్రూపులు ఏర్పడ్డాయని చెప్పారు. గ్రూపులు ఏర్పడటంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధోగాతి పాలు కావడం విచారకరమన్నారు. అయినప్పటికీ కరీంనగర్ , ఉమ్మడి మెదక్ , సంగారెడ్డి జిల్లాల తోపాటు మునుగోడు, తుంగతుర్తి వంటి అసెంబ్లీ నియోజక వర్గాలలో తమ పార్టీ నిర్మాణపరంగా చాలా బలంగా ఉందని , భవిష్యత్తులో తాము ఇక్కడ ఎన్నికలలో విజయం సాధిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని పాడేరు విశాఖ పట్నం, గుంటూరు, పలనాడు ప్రాంతాలలో కూడా తమ పార్టీ బలంగా ఉందన్నారు. అదేవిధంగా సామాజిక పరివర్తన పై అవగాహన , రాజ్యాధికారం , సాధికారత విషయాలలో చైతన్యం వర్గాలన్నీ బహుజన్ సమాజ్ పార్టీ వైపు రాక తప్పదని పేర్కొన్నారు. ఒక ప్రశ్నకు సమాధానంగా స్థానిక సంస్థల ఎన్నికలలో తమ పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని , పొత్తులు లేక ఒంటరి పోరు అనే విషయం తమ జాతీయ అధ్యక్షురాలు , మాజీ ముఖ్యమంత్రి బహన్ మాయావతి నిర్ణయిస్తారని తెలిపారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం భాస్కర్ రెడ్డి



**కామారెడ్డి, ఆగస్టు 30( బాన్సువాడ) :** బాన్సువాడ నియోజకవర్గంలో రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు బాన్సువాడ నియోజకవర్గంలో జీవనాన్ని స్థంభింపజేశాయి. బాన్సువాడ ,కోటగిరి, వర్ని, చందూర్ మండలాల్లో పలు గ్రామాలు ముంపుకు గురై రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. పంట పొలాలు ఇసుక మాయమై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలతో మమేకమవుతూ సాగిన విస్తృత పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.

**గ్రామాల్లో ప్రత్యక్ష పరిశీలన...**భాస్కర్ రెడ్డి వర్ని మండలంలోని శ్రీనగర్, శంకోర, రాజ్‌పేట, కూనిపూర్ (వెంకటేశ్వర క్యాంప్) గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. శ్రీనగర్ వద్ద వరద నీటి ఉధృతికి పూర్తిగా నష్టపోయిన నర్సరీని, ఇసుక మేటలు కప్పేసిన పంట పొలాలను చూసి రైతులను పరామర్శించారు. వర్ని-నిజామాబాద్ ప్రధాన రహదారి దెబ్బతిన్న పరిస్థితిని,బాన్సువాడ గ్రామీణం లోని కొనపూర్ , హన్మజీపేట తదితర ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**కాలినడకన ప్రయాణం....**వాగులు, వంకలు, బురదతో నిండిన ప్రాంతాల్లోనూ వెనుకాడకుండా కాలినడకన వెళ్లి పరిస్థితిని స్వయంగా అంచనా వేయడం ఆయన పర్యటనకు ప్రత్యేకతను తెచ్చింది. కష్టాల్లో ఉన్న ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను విన్న వెంటనే సహాయక చర్యలు అందించేలా అధికారులకు సూచనలు ఇచ్చారు.

**బాధితులకు భరోసా...**"ప్రజలు ఒంటరిగా లేరు. కాంగ్రెస్ పార్టీ బాధితుల పక్కన ఎల్లప్పుడూ ఉంటుంది. పంట నష్టపరిహారం, రహదారి పునరుద్ధరణ, విద్యుత్-తాగునీటి సదుపాయాల కోసం కృషి చేస్తాను" అని భాస్కర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన మాటలు విన్న ప్రజలు ఉత్సాహం పొందారు.

**తండ్రి బాటలో తనయుడు...**సీనియర్ నేత పోచారం సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రజల్లోకి వెళ్లి సమస్యలను స్వయంగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న భాస్కర్ రెడ్డి, తన తండ్రి బాటలో ముందుకు సాగుతున్నారని ప్రజలు అభిప్రాయపడ్డారు. వరద ముప్పు ప్రాంతాల్లో ఆయన విస్తృత పర్యటన స్థానికులకు ధైర్యాన్ని ఇచ్చింది.

**ప్రజల్లో విశ్వాసం పెరిగింది...**పర్యటనలో బాన్సువాడ,కోటగిరి, వర్ని, చందూర్ మండలాల ప్రజలతో మమేకమైన భాస్కర్ రెడ్డి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఆయన పర్యటన ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతూ, యువ నాయకుడిగా తన ప్రత్యేక శైలిని చూపించింది. నియోజకవర్గనాయకులు,కార్యకర్తలు ఆయనతో పాటు పాల్గొన్నారు..

# ట్రైకార్ ద్వారా నిరుద్యోగ గ్రామీణ యువతకు 105 రోజుల పాటు నైపుణ్య శిక్షణ

**మహబూబ్ నగర్ ఆగస్టు30( సమయ్డం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖచే ట్రైకార్ ఎస్టీ కార్పొరేషన్, హైద్రాబాద్ గారి ఆధ్వర్యంలో, గ్రామీణ ప్రాంత నిరుద్యోగ గిరిజన యువత కోసం డీడీయూ - జీకేవై (DDU-GKY) పథకం కింద ఉచిత శిక్షణ, వసతి సదుపాయాలతో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు క్రింది రంగాలలో 105 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వబడును. 1) అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ), అర్హత బి.కాం ఉత్తీర్ణత, 2) కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ అర్హత ఇంటర్ ఉత్తీర్ణత 3) ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీసింగ్ అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత 4) సోలార్ సిస్టమ్ ఇన్‌స్టలేషన్ అండ్ సర్వీస్ అర్హత 10వ తరగతి/ఐటీఐ ఉత్తీర్ణత ఇతర అర్హతలు 1) అభ్యర్థుల వయస్సు 15 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి 2) అభ్యర్థులు తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతానికి చెందినవారై ఉండాలి 3) చదువులు కొనసాగిస్తున్న వారు అర్హులు కారు తీసుకు రావలసిన పత్రాలు 1) ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు జిరాక్స్ ప్రతులు 2) పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు 3) ఆధార్ కార్డ్ 4) రేషన్ కార్డ్ ఇంటర్వ్యూ స్థలం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, జలాల్ పూర్ (గ్రా), పోచంపల్లి (మండలం), యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ , అడ్మిషన్ చివరి తేదీ: 01-09-2025 .ఈ అవకాశమును గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, మహబూబ్ నగర్ కె. జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు., జనరల్ మేనేజర్, ట్రైకార్, హైదరాబాద్ గారిని సంప్రదించగలరు.

# వినాయక పూజలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



**వెల్దుర్తి ఆగస్టు 30,(సమయం న్యూస్ ):** వెల్దుర్తి మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. స్థానికంగా జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి ఉత్సవాలు 47 ఏళ్లకు చేరుకున్నట్లు సంఘం అధ్యక్షులు కిష్ట గౌడ్ తెలిపారు. 1978లో సంఘం స్థాపించి విగ్రహ ప్రతిష్ట జరుపుతున్నట్లు తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం సభ్యుల కోరిక మేరకు నూతన భవన నిర్మాణానికి మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిజికల్ ఐడియాథాన్

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ఆగస్టు 30( సమయం న్యూస్). :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ (ఐ4టివై) 2.0, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫిజికల్ ఐడియాథాన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐ4టివై ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి హాజరై ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సామాజిక ఆవిష్కరణలు - సరళమైన జీవితానికి" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు ప్రాధాన్యమని, ప్రజా ప్రయోజనకర ఆవిష్కరణల ద్వారా అవసరాలు సమకూర్చడంతో పాటు వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చని, సమాజానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా సృష్టించిన ఆవిష్కరణలను అమలు చేసే విధానాన్ని వివరించడం, ఆవిష్కరణలను అమలు చేయడం కొరకు చేపట్టవలసిన విధానాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, ఇందులో ఎంపికైన ఆవిష్కరణలను రూపొందించిన ఆవిష్కర్తలకు 6 నెలలు శిక్షణ అందించి ప్రజా ప్రయోజనకరంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగం చేయడం కంటే ఉపాధిని సృష్టించి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి 160 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. ఐడియాథాన్ కార్యక్రమంలో 18-35 సంవత్సరాల వయసు గల యువత, అధ్యాపకులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలను సిద్ధం చేసి వ్యవస్థాపక విద్య అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లాకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు దినేష్ కార్తీక్ టీం తయారు చేసిన ప్రోటో టైపు ఆవిష్కరణలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారూ.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశించించిన జిల్లా కలెక్టర్



**బాసర ఆగస్టు30 ,( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం బాసర మండలం బిద్రెల్లి గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న సోయా పంటను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించిన కలెక్టర్, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంట నష్టం అంచనాలను వెంటనే సిద్ధం చేసి, రైతుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ. తహసిల్దార్ పవనచంద్ర, అధికారులు పాల్గొన్నారు.

# బైకు దొంగల ముఠా అరెస్ట్



**శేరిలింగంపల్లి ఆగస్టు 30 సమయం న్యూస్.:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల చెరువులకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులు ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు పోలీసులు తరలించారు. వారి నుండి 42 లక్షల రూపాయల విలువైన 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు శనివారం ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ గ్యాంగును పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను ఆయన అభినందించారు

# స్వాతిని హత్య చేసిన నరరూప రాక్షసునికి వెంటనే ఉరిశిక్ష విధించాలి

**-బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్**





**రంగారెడ్డి ఆగస్ట్ 30 సమయం న్యూస్,:** మహేందర్ రెడ్డిని ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును విచారణ జరిపించి అతడికి ఉరి శిక్ష విధించాలని బీసీ సంఘం రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడాలో ఇటీవల స్వాతి యాదవ్ ను అదే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి అనే నరరూప రాక్షసుడు ప్రేమ పేరుతో ఆమెకు మాయమాటలు చెప్పి లొంగపరచుకొని రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని ఈనెల 23వ తేదీన తల,కాళ్లు,చేతులు నరికి అతి గోరంగా హత్య చేసి మూసిలో పడవేసాడు. ఈ విషయమై బిసి ఐక్యవేదిక తరపున, వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరహంతకుడికి ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి ఉరిశిక్ష పడేంత వరకూ బీసీ ఐక్య వేదిక కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉంటుందని ఆయన అన్నారు. వీరితోపాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్, గొర్రెల మేకల పెంపకం దారుల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, పూడూరు మండల్ మాజీ ఎంపీపీ మల్లేష్,బీసీ సంఘం జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్, దేవనోనిగూడెం మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, సిరిగాయిపల్లి మాజీ సర్పంచ్ వెంకట దాసు,వికారాబాద్ బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం యాదవ్,బీసీ సంఘం ధారూర్ మండల కన్వీనర్ సుధాకర్ యాదవ్,బీసీ సంఘం వికారాబాద్ మండల కన్వీనర్ యాదగిరి యాదవ్,సంపత్ యాదవ్, మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# స్తానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి.

**● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ఆగస్టు30( సమయం న్యూస్).:** రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వత తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 31 న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డీపీఓ యాదయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆపద్బాంధువులా నిలిచిన సబ్ కలెక్టర్ కిరణ్మయి శెట్టి

**● బాధితుల్లో ధైర్యం నింపుతూ**

**రాత్రింబగళ్లు ప్రజల మధ్య**

**కామారెడ్డి, ఆగస్టు 30 (సమయం న్యూస్) :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంజీరా నది ఉధృతి పెరిగి జుక్కల్, బాన్సువాడ పరిధిలోని అనేక గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ప్రజలు ఆందోళనతో వణికిపోతుండగా బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి శెట్టి రాత్రింబగళ్లు ప్రజల మధ్య ఉండి వారికి అండగా నిలిచారు. ప్రజల ఇళ్లలోకి నీరు చేరి, ఆస్తులు నష్టపోయి, పశువులు ప్రాణాపాయంలో చిక్కుకున్న వేళ ఆమె SDRF బృందాలు, రెస్క్యూ సిబ్బందితో కలిసి గ్రామాల వారీగా పర్యటించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ముందుండి సహకరించారు. వారి సమన్వయంలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ సిబ్బంది పనిచేయడం వల్ల అనేక కుటుంబాలు సురక్షిత ప్రదేశాలకు తరలించబడ్డాయి. ఈ సమన్వయం విజయవంతంగా సాగేందుకు కిరణ్మయి శెట్టి ప్రత్యేక చొరవ చూపారు. ట్రాక్టర్ మీద ప్రయాణించి లోతట్టు ప్రాంతాల వరకు వెళ్లి ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా విన్నారు. ఎక్కడ సమస్య కనిపించినా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరదలో చిక్కుకున్న చిన్నారిని స్వయంగా ఎత్తుకుని సురక్షిత ప్రదేశానికి చేర్చడం ప్రజల మనసులను కదిలించింది. వృద్ధులను ఆదరించి నిలబెట్టడం, మహిళలకు ధైర్యం చెప్పడం ప్రజల్లో విశ్వాసాన్ని నింపింది. మంజీరా ఉధృతి తగ్గేవరకు ఎవరూ వాగులు, చెరువుల దగ్గరికి వెళ్లరాదు. రైతులు పొలాలకు వెళ్లరాదు. అత్యవసరం అయితే తప్ప బయటికి రాకూడదని స్పష్టంగా సూచించారు. పునరావాస కేంద్రాలను సందర్శించి ఆశ్రయం పొందిన కుటుంబాలతో కూర్చుని వారి సమస్యలు విన్నారు. ఆహారం, త్రాగు నీరు, మందులు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించారు. ప్రజలు ఆమెను చూసి ఆపద్బాంధువులా భావించి ప్రశంసలు కురిపించారు. రాత్రివేళల్లో కూడా అధికారులు, సిబ్బందితో కలిసి పహారా కాసారు. ఎక్కడ సమస్య తలెత్తినా






వెంటనే పరిష్కారం అయ్యేలా చూసుకున్నారు. రాత్రి దీపాల వెలుగులోనూ, పగటి వర్షపు చినుకుల్లోనూ ఆమె ఉండటం ప్రజలకు ఒక గొప్ప భరోసాగా మారింది. గ్రామాల్లో కలిసిన ప్రజలు ఒకే గొంతుతో చెబుతున్నారు. ఆపదలో మా మధ్యకు వచ్చి మమ్మల్ని ఆదరించడం మాకు ధైర్యాన్ని ఇచ్చింది. మా గ్రామాలకు సబ్ కలెక్టర్ కిరణ్మయి శెట్టి రాక ఒక వరప్రసాదం లాంటిదని అన్నారు. రైతులు పశువులను కాపాడే చర్యలను అభినందించారు. మహిళలు ఆమెను ఉక్కు మహిళగా కొనియాడుతున్నారు. ప్రతి గ్రామంలో ఒకే భావన ప్రతిధ్వనిస్తోంది. మేము ఒంటరివాళ్లం కాదు. మాకు కిరణ్మయి శెట్టిఉన్నారు. ఆమెసేవలను, ధైర్యాన్ని కొనియాడుతున్నారు.

# స్టాండింగ్ కమిటీ లో 9 అంశాలు, 4 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం

**హైదరాబాద్, ఆగస్టు 30( సమయం న్యూస్).** నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 9 అంశాలు, 4 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్,సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా.ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, మహాలక్ష్మిరామన్ గౌడ్, సి.ఎన్.రెడ్డి, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణుగోపాల్, సుభద్ర, పంకజ, గీతా రాధిక, మంగతాయారు, జోనల్ కమిషనర్ లు హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ సిసిపి గంగాధర్, సి ఈ లు భాస్కరరెడ్డి, సహదేవ్ రత్నాకర్, లేక్స్ ఈఈషసారాయణ, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.





స్టాండింగ్ కమిటీ ఎజెండా అంశాలు:

1.ఎల్ బి నగర్ జోన్ హయాత్ నగర్ సర్కిల్ వార్డు నంబర్ 11 లో గల కుమ్మరి కుంట చెరువు నుండి రాఘవేంద్ర కాలనీ బస్ డిపోహోవరకు 600 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టేబాక్స్‌డ్రెయిన్ నిర్మాణానికి టెండర్ పిలుచుటకు పరిపాలన అనుమతి కి కమిటీ ఆమోదం.

2.సి ఆర్ ఎం పి రెండో దశలో 1142. 54 కిలోమీటర్లు రూ. 2828 కోట్లు వ్యయంతో ( 2025 నుంచి 2030) వరకు 5 ఏళ్ల వరకు పాత టర్న్ అండ్ కండిషన్ 5 ఏళ్ల పాటు జోన్ వారిగా ప్యాకేజీ తో చేపట్టేందుకు పెండింగ్ అప్రూవల్ తో ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు రివైజ్డ్ అంచనా వ్యయం మంజూరు కు అనుమతి కోరుతూ కమిటీ ఆమోదం.

3. (A) కూకట్ పల్లి సర్కిల్ వార్డు నెంబర్ 120 లోగల బాలానగర్ ఫ్లైఓవర్ కింద స్పోర్ట్స్ ఏరిన నిర్వహణ కు ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ పిలుచుటకు కమిటీ ఆమోదం.

(B) ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ బేస్ ధర ప్రకారం ఏడాదికి రూ.1,35,550 రెంటల్ చార్జెస్‌చెల్లించుటకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం.

4. చార్మినార్ జోన్, చార్మినార్ పాత బస్టాండ్ వద్ద మల్టీ లెవెల్ పార్కింగ్ నిర్మాణానికి( DBFOT) డిజైన్, బిల్డ్, ఫైనాన్స్ ఆపరేషన్ అండ్ ట్రాన్స్ఫర్ బేసిస్ ప్రకారంగా 15 సంవత్సరాలు, ఆ తర్వాత మరో 5 ఏళ్ల పాటు పెర్ఫార్మెన్స్ కండిషన్ ప్రకారంగా పెంచేందుకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం.

5. ఈ ఈ ఎస్ ఎల్ కాంట్రాక్ట్ ముగిసినందున, ఎక్స్టెన్షన్ అప్ ఇంట్రెస్ట్ సమగ్ర ఆపరేషన్,నిర్వహణ కాంట్రాక్ట్‌తో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎల్ ఈ డి వీధి లైట్స్, ccms బాక్స్ లు, ఎల్ ఈ డి లైట్లు, ccms ప్యానెల్ పోల్ కేబుల్, పోల్ బాక్స్/ విండోయాక్సెసరీస్ పాత స్తంభాలు ఆపరేషన్ నిర్వహణతో పాటుగాకొనపు కొత్త ఎల్ ఈ డి పిక్చర్స్ మరియు సి సి ఎం ఎస్ ఏర్పాటు రూ.897 కోట్ల రూపాయలు (18 శాతం జి ఎస్ టి) తో అంచనా తోఫార్సుగా పరిపాలన అనుమతి తో పాటు గా టెండర్ పిలుచుటకు సిఫార్సు కి కమిటీ ఆమోదం.

6 ఖైరతాబాద్ జోన్ లో వివిధ ప్రాంతాలలో స్మార్ట్ పార్కింగ్ మౌలిక వసతులు, డిజిటల్ సపోర్ట్ కోసం ఎక్స్టెన్షన్ ఆఫ్ ఇంట్రెస్ట్ పిలువగా అర్హత కలిగిన రెండు బిల్డర్స్ (జ్యూతిసొల్యూషన్స్,జూకె టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ( ఆర్ పి ఎగ్) ప్రతిపాదనలు క్వాలిఫై ఆయన బిల్డర్స్ ( గత కమిటీ ఎజెండా 6 వరుస సంఖ్య 27,) అనుమతి కోరగా కమిటీ ఆమోదం.

7. (A) గోషామహల్ సర్కిల్ లో గల బేగం బజార్ ఫిష్ మార్కెట్ డిప్యూటీ కమిషనర్ టెండర్ కమ్ ఓపెన్ యాక్షన్ కౌన్సిల్ చేయగా 16 స్టాల్ లు తో పాటుగా 15 స్టాల్స్ కు సాధారణ రెట్ల కు పలికారు.

ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి తెలంగాణ మత్స్యకారుల సహకార సంఘం సమాఖ్య యొక్క అభ్యర్థనను పరిగణలోనికి తీసుకోవాలి. ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఫ్లోర్ వారిగా అద్దె/ లీజు ప్రకారం కిరాయి చెక్కించాలి. ఇంతకు ముందు ఉన్న ఎండు చేపల వ్యాపారులకు 16 దుకాణాలు కు గాను 15 స్టాల్స్‌ఆర్డినరీ రేట్స్ కేటాయించడానికి,తెలంగాణ ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ లేఖను పరిగణలోకి తీసుకొని మిగిలిన స్టార్స్ ప్రభుత్వ ఉత్తర్వు 25 తేదీ 31.01.2018 లీజు ప్రాపర్టీ రెన్యువల్ ను ప్రభుత్వ ఉత్తర్వు 5.2.2911 ననుసరించి ఫ్లోర్ వారిగా లీస్/ అద్దె చార్జెస్ ప్రభుత్వ ఉత్తర్వు 25, తేదీ 3.1.2018 ప్రకారం ఇచ్చుటకు.

పిటిషనర్ 3291/4099/2025 ప్రకారంగా 9 ఎండు చేపల విక్రయదారులకు కేటాయించిన పాత హోటల్ యజమానులు అద్దె చెల్లించిన రషీదులు ప్రూఫ్ కొరకు సమర్పించాలి. హా

8. జిహెచ్ఎంసి హెల్త్ సెక్షన్ హెడ్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వెంకటేష్ తో పాటు ఇతరులకి పదోన్నతి కల్పించుటకు కమిటీ ఆమోదం.

9. జులై మాసానికి సంబంధించిన ఆదాయ వ్యయాల సమాచారాన్ని వివరించుట కమిటీ ఆమోదం.

టేబుల్ ఐటమ్స్

1. హయత్‌నగర్ సర్కిల్-3లోని నాగోల్ చెరువు నుండి వేంకటరామణ కాలనీ వరకు మూసీ నది లోకి వెళ్లే SWD RCC బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.500.00 లక్షల వ్యయంతో పరిపాలనా అనుమతి %-% కార్పొరేషన్‌కి సిఫార్సు - ఆమోదం కోరడమైనది.

2.హొంజారా హిల్స్ లో రోడ్ నం.5 నుండి స్ట్రీట్ నం.1 వరకు (జేవీఆర్ బంజారా అవెన్యూ) హైదర మంజిల్ నుండి కలివా హౌస్ వరకు 18 మీటర్ల వెడల్పుతో రోడ్డు అభివృద్ధి ప్రణాళిక. దీనికై ప్రభావితమయ్యే 30 ఆస్తుల స్వాధీనానికి అనుమతి - కార్పొరేషన్‌కి సిఫార్సు - ఆమోదం కోరడమైనది.

3. CE (Lakes) సమర్పించిన ప్రతిపాదన:a) 31.10.2025 వరకు మిగతా పనులు, తుది బిల్లులు పూర్తి చేయుటకు APDSS 60(C) కింద M/s BPR Infra Projects కి అనుమతి.

b) మిగతా పనుల కోసం =ం.2,04,31,740 (రూ.2,04,48,016 - రూ.16,276) విలువతో పాత రేట్లపైనే (-16.89% తగ్గింపు) ఒప్పందం కుదుర్చుటకు అనుమతి.

c) ప్రైమ్ ఏజెన్సీ అయిన M/s శ్రీ ఒర్సు మారుతి - పనులు పూర్తయ్యే వరకు, డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ వరకు, చెల్లింపులు పూర్తి అయ్యే వరకు హోల్డ్‌లో ఉంచబడును.

4. శేరిలింగంపల్లి జోన్ లో అంబేద్కర్ కాలనీ నుండి సిషుమందిర్ ప్రాంతం (తిమ్మక్క చెరువు) వరకు వర్షపు నీటి కాలువ నిర్మాణానికి రూ.560.00 లక్షల వ్యయంతో, SNDP నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలనా అనుమతి - కార్పొరేషన్‌కి సిఫార్సు - ఆమోదం కోరడమైనది.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

## స్పెషల్ ఆఫర్ ఇచ్చిన బీసీసీఐ

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా? అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా? అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల



క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.

# రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ గుడ్ బై!



రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన అదనపు బాధ్యతలను స్వీకరించేందుకు ద్రవిడ్ నిరాకరించినట్లు పేర్కొంది. రాహుల్ ద్రవిడ్ అందించిన సేవలకు రాజస్థాన్ రాయల్స్ కృతజ్ఞతలు తెలిపింది. పింక్ జెర్సీలో మీ ఉనికి యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులకు కూడా స్ఫూర్తినిచ్చింది. మీరు ఎప్పటికీ ఒక రాయల్. మీ సేవలకు ధన్యవాదాలు'అనే క్యాప్షన్‌తో వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేసింది. మరో పోస్ట్‌లో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసిందని పేర్కొంది. 'రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. రాహుల్ చాలా ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్ ప్రయాణంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం ఒక తరాన్ని ప్రభావితం చేసింది. జట్టులో బలమైన విలువలను నింపింది. ఫ్రాంచైజీ సంస్కృతిపై చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ నిర్మాణ సమీక్షలో భాగంగా.. రాహుల్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కానీ ఆయన అందుకు నిరాకరించారు. రాజస్థాన్ రాయల్స్‌తో పాటు ఆటగాళ్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.'అని పేర్కొంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 46 మ్యాచ్‌లు ఆడిన ద్రవిడ్.. గతేడాది హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. ఐపీఎల్‌లో కోచ్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. అతని పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు వేటుకు గురైన రెండో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. ఇప్పటికే కోల్‌కతా నైట్‌రైడర్స్ తమ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి చంద్రకాంత్ పండిట్‌ను తప్పించింది. ఐపీఎల్ 2023 సీజన్‌కు ముందు అతను ఆ జట్టులో చేరగా.. ఐపీఎల్ 2024 టైటిల్‌ను కేకేఆర్ గెలుచుకుంది. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది.

## సల్మాన్ నిజామ్ పరుగుల సునామీ

మన దేశంలో టాలెంటుకు కొరత లేదు. ఈ దేశంలో ప్రతిరోజూ కొత్త కొత్త స్టార్లు వెలుగులోకి వస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రాష్ట్రాలలో టీ20 లీగ్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ పరుగుల సునామీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ బ్యాటింగ్ తుఫాను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టి ఒక రికార్డు సృష్టించాడు. దీంతో ఒకే ఓవర్‌లో 40 పరుగులు రాబట్టాడు. కేరళ క్రికెట్ లీగ్‌లో అదానీ తిరువనంతపురం రాయల్స్, కలికట్ గ్లోబ్‌స్టార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులకు ఒక అద్భుతమైన ఎక్స్?పీరియన్స్ ఎదురైంది. కలికట్ గ్లోబ్‌స్టార్ జట్టు 18 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 115 పరుగులు మాత్రమే చేసింది. ఆ సమయంలో 13 బంతుల్లో 17 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్న సల్మాన్ నిజార్‌పై అందరి ఆశలు నిలిచాయి. 19వ ఓవర్‌లో సల్మాన్ మొదట 5 సిక్స్‌లు కొట్టి, చివరి బంతికి ఒక పరుగు తీసుకున్నాడు. ఆ తర్వాత చివరి ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఓవర్‌లో ఒక నోబాల్, వైడ్ కూడా ఉన్నాయి. ఈ విధంగా ఒకే ఓవర్‌లో ఏకంగా 40 పరుగులు వచ్చాయి. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టాడు. ఈ రెండు ఓవర్లలో మొత్తం 71 పరుగులు వచ్చాయి. దీంతో అతని జట్టు 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. సల్మాన్ కేవలం 26 బంతుల్లోనే 86 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు. సల్మాన్ నిజార్ తన 86 పరుగుల ఇన్నింగ్స్‌లో మొత్తం 12 భారీ సిక్స్‌లు కొట్టాడు. ఈ కేరళ క్రికెట్ లీగ్ 2025 సీజన్‌లో సల్మాన్ విధ్వంసం క్రియేట్ చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా అతను 26 బంతుల్లో అజేయంగా 48 పరుగులు, 34 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇదే సీజన్‌లో మరోసారి అతను 44 బంతుల్లో 77 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్ 2025లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సల్మాన్‌ను ట్రయల్స్‌కు పిలిచింది. అతని ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఐపీఎల్ 2026 వేలంలో భారీ మొత్తం పలికే అవకాశం ఉంది.

# ఆసియా కప్ మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పు

ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఇందులో ఆసియాలోని 8 జట్లు తలపడనున్నాయి. అయితే, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఆసియా కప్ మ్యాచ్‌ల సమయాలలో ఒక ముఖ్యమైన మార్పు చేశారు. ఈ టోర్నమెంట్ యూఏఈ (దుబాయ్)లో జరుగుతుంది. నిజానికి, ఈ మ్యాచ్‌లు యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, పగటిపూట ఎక్కువగా వేడిగా ఉండటం వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా, అంటే సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. ఆసియా కప్ 2025 ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పు కారణంగా, భారత్‌లో ఈ మ్యాచ్‌లను రాత్రి 8 గంటల నుంచి ప్రత్యక్షంగా చూడవచ్చు. యూఏఈలో సెప్టెంబర్ నెలలో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ వేడి నుంచి ఆటగాళ్లకు కాస్త ఉపశమనం లభించడానికి మ్యాచ్ సమయాన్ని అరగంట పెంచారు. క్రికెట్ బోర్డు ఈ సమయాన్ని మార్చాలని బ్రాడ్‌కాస్టర్స్‌ను కోరింది. ఆ తర్వాత భరించలేని వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 18 మ్యాచ్‌ల సమయాలను అరగంట పెంచారు. ఈ 18 మ్యాచ్‌లు డే-నైట్ మ్యాచ్‌లు. అయితే, సెప్టెంబర్ 15న యూఏఈ, ఒమన్ మధ్య జరిగే పగటి మ్యాచ్ సమయాలలో ఎలాంటి మార్పు లేదు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది.



# చిన్నస్వామి వద్ద తొక్కిసలాట ఘటన

## మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం




బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.

# డీపీఎల్‌లో రచ్చ రచ్చ..

## నితీష్ రాణా-దిగ్వేష్ రాఠీలకు జరిమానా

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025లో వాగ్వాదం తర్వాత నితీష్ రాణా, దిగ్వేష్ రాఠీలకు భారీ జరిమానా విధించారు. ఈ సంఘటన శుక్రవారం జరిగిన ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో జరిగింది. ఈ మ్యాచ్ వెస్ట్ ఢిల్లీ లయన్స్, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ మధ్య జరిగింది. నితీష్ రాణా, దిగ్వేష్ రాఠీలు ఇద్దరూ మైదానంలో గొడవ పడడం, ఒకరికొకరు సైగలు చేసుకోవడం వల్ల వారిపై జరిమానా విధించారు. మ్యాచ్ తర్వాత డీపీఎల్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటన ప్రకారం.. నితీష్ రాణాతో గొడవ కారణంగా దిగ్వేష్ రాఠీకి 80 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించారు. ఎనిమిదో ఓవర్‌లో నితీష్ రాణా దిగ్వేష్ వేసిన బంతులకు వరుసగా మూడు సిక్సర్లు కొట్టడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం మొదలైంది. నితీష్ రాణా రివర్స్ స్వీప్ చేసి సిక్స్ కొట్టిన తర్వాత వాతావరణం మరింత హీటెక్కింది. దిగ్వేష్ రాఠీ ఇలా ఇబ్బందుల్లో పడటం ఇది మొదటిసారి కాదు. అంతకు ముందు ఐపీఎల్ 2025లో కూడా అతనికి మూడుసార్లు జరిమానా విధించారు. డీపీఎల్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.. ఆర్టికల్ 2.2 కింద క్రీడా స్ఫూర్తిని ఉల్లంఘించినందుకు దిగ్వేష్ రాఠీపై 80 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించినట్లు పేర్కొంది. అదేవిధంగా, నితీష్ రాణాకు ఆర్టికల్ 2.6ను ఉల్లంఘించినందుకు 50 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా విధించారు. నితీష్ రాణా ఎలిమినేటర్ మ్యాచ్‌లో 55 బంతుల్లో 134 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి, వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు 7 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ విజయంతో వెస్ట్ ఢిల్లీ లయన్స్ క్వాలిఫైయర్ 2లో స్థానం సంపాదించుకుంది. ఈ మ్యాచ్ ఆగస్టు 30న ఈస్ట్ ఢిల్లీ రైడర్స్‌తో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ ఆగస్టు 31న సెంట్రల్ ఢిల్లీ కింగ్స్‌తో జరుగుతుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో వెస్ట్ ఢిల్లీ లయన్స్, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ మధ్య ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) 2025 ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే ఇరువురు ఆటగాళ్లు ఘర్షణ పడ్డారు. ఈ డూ-ఆర్-డై మ్యాచ్‌లో ఇరుజట్లు హోరాహోరాగా పోరాడాయి. ఈ మ్యాచ్‌లో దిగ్వేశ్ రాఠీ వేసిన మొదటి ఓవర్? రెండో బంతికి నితీశ్ రాణా ఫోర్ కొట్టాడు. ఆ తరువాత వరుస బంతుల్లో 3 సిక్సర్లు బాదాడు. తరువాత దిగ్వేశ్ వేసిన రెండో ఓవర్‌లోనూ నితీశ్ రెచ్చిపోయి ఆడాడు. ఒక ఫోర్, 2 సిక్స్‌లు కొట్టాడు. అప్పుడే దిగ్వేశ్ రాఠీ మైండ్ గేమ్ ఆడడం మొదలు పెట్టాడు. స్పీడ్‌గా వచ్చి బంతి వేసినట్లు యాక్ట్ చేశాడు. దీనితో నితీశ్‌కు చిర్రెత్తుకు వచ్చింది. దిగ్వేశ్ రాఠీ మరో బంతి వేసేటప్పుడు పక్కకు తప్పుకున్నాడు. దీనితో ఇరువురు ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం నడిచింది.




చివరకి సహనం కోల్పోయిన నితీశ్ దూకుడుగా దిగ్వేశ్ వైపునకు వెళ్లాడు. ప్రమాదం గమనించిన ఎంపైర్లు, తోటి ఆటగాళ్లు అతన్ని ఆపడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున స్పిన్నర్ దిగ్వేశ్ రతి (25) అడిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం జరిగిన డీపీఎల్ మ్యాచ్‌లో, దిగ్వేశ్ రాఠీ తాను వేసిన రెండు ఓవర్లలో ఏకంగా 39 పరుగులు ఇచ్చాడు. అందులో 38 పరుగులు ఒక్క రాణానే కొట్టాడు. అయితే ఇదే మ్యాచ్‌లో నితీశ్ రాణా సహచరుడు క్రిష్ యాదవ్ కూడా ప్రత్యర్థి ఆటగాళ్లతో ఘర్షణ పడ్డాడు. కానీ ఈసారి నితీశ్ రాణా ఆ గొడవను ఆపాడు.

ఈ వీడియో కూడా ఫుల్ వైరల్ అయ్యింది. ఇంతకీ ఏం జరిగిందంటే? అమన్ భారతి వేసిన బంతికి భారీ షాట్ ఆడాలని క్రిష్ ప్రయత్నించాడు. కానీ బౌండరీ వద్ద ఉన్న అన్మోల్ శర్మ దానిని క్యాచ్? చేశాడు. దీనితో ఔట్? అయిన క్రిష్? ప్రత్యర్థి ఆటగాడితో గొడవకు దిగాడు. అయితే అంతకు ముందు దిగ్వేశ్?తో గొడవ పడిన నితీశ్, ఈసారి గొడవలు వద్దు అంటూ తన సహచరుడిని అక్కడ నుంచి తీసుకెళ్లిపోయాడు. దీనితీ ఈ వీడియో కూడా వైరల్ అయ్యింది.





# ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

## విడుదల కోసం అభిమానుల ఆసక్తి



స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

# మీనాక్షి జోరు జీరోకి దగ్గరలో!

టాలీవుడ్ కి ఉవ్వెత్తున దూసుకొచ్చింది మీనాక్షి చౌదరి. తొలి సినిమా -ఇచట వాహనములు నిలుపరాదు%-%తో డీసెంట్ హిట్ అందుకుంది. ఆ సినిమా రిలీజ్ కు ముందే అమ్మడిలో ప్రతిభను గుర్తించిన గురూజీ త్రివిక్రమ్ సక్సెస్ అవుతుందని ముందే జోస్యం చెప్పారు. ఆయన అన్నట్లుగానే సక్సెస్ అయింది. వరుస అవకాశాలతో బిజీ నటిగా మారింది.%-% గుంటూరు కారం%-%లో సెకెండ్ లీడ్ ఛాన్స్ ఇచ్చి గురూజీ సైతం ప్రోత్స హించారు. అంతకుముందే %-%హిట్ ది సెకెండ్ కేస్%-% తో మరోహిట్ ఖాతాలో వేసుకుంది. అదే సమయంలో కోలీవుడ్ లో %-%కోలై %-%చిత్రంతో లాంచ్ అయింది. అక్కడా అనుకున్నట్లుగా అవకాశాలు బాగానే వరించాయి. ఆరంభంలో దళపతి విజయ్ సరసన %-%ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్%-% లో ఛాన్స్ అందు కుంది. మొత్తంగా గత ఏడాది ఆరు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. కానీ వాటిలో విజయాలెన్ని అంటే? ఒకటి రెండే కనిపిస్తున్నాయి. మరి ఈ వైఫల్యాలు మీనాక్షి జోరుకు బ్రేక్ లు వేసాయా? ఆజోరు జీరోకి కూడా పడిపోయే అవకాశం ఉందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఈ ఏడాది %-%సంక్రాంతికి వస్తున్నాం %-%తో బ్లాక్ బస్టర్ అందుకుంది. అదీ సెకెండ్ లీడ్ లోనే. సినిమా పెద్ద విజయం సాధించినా? చేతిలో కొత్త సినిమాలైతే ఏవీ కనిపించలేదు. ప్రస్తుతం %-%అనగనగా ఒక రోజు%-% అనే సినిమా చేస్తోంది. ఈ సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. ఇది మీనాక్షి కెరీర్ లో ఏమాత్రం ఊహించనది. అమ్మడు స్పీడ్ కు స్టార్ లీగ్ లో చేరడం పెద్ద పనిగా కనిపించలేదు. సక్సెస్ తో వచ్చిన గుర్తింపు..పెర్ఫార్మర్ కావడంతో? ఆ ట్యాలెంట్ తో స్టార్ లీగ్ ఈజీ అనుకున్నా? చేతిలో ఛాన్సులు లేకపోవడం అన్నది వెనక్కి లాగుతోంది. మరి అమ్మడు ఈ దశను ఎలా దాటుంతుందో చూడాలి. ప్రస్తుతం నాయికల మధ్య పోటీ ఎలా ఉంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ట్యాలెంట్ తో పాటు అదృష్టం కూడా ఉంటేనే అవకాశాలు వస్తున్నాయి. పైగా మీనాక్షి చౌదరి కొన్ని పరిమితులతోనే నటిగా కొనసాగుతోంది. గ్లామర్ పాత్రలకు తొలి నుంచి దూరంగానే ఉంది. ఆ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోయింది. మరి ఇప్పుడు ఛాన్సులు లేని వేళ సడలింపు ఇస్తుందా? ఇచ్చినా ఇండస్ట్రీ కొత్త చాన్సులు కల్పిస్తుందా? అన్నది వేచి చూడాలి.

# దసరా కానుకగా పవన్ కళ్యాణ్ ఓజి

## సువ్విసువ్వి పాటకు వేలాది లైక్‌లు

హరిహర వీరమల్లు చిత్రంతో నిరాశపరిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఓజీ చిత్రంతో ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ' ఓజీ ' చిత్రం దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'అఖండ 2' చిత్రం దసరాకి వస్తుందని ముందు ప్రచారం జరిగినా, అది రేసు నుంచి తప్పుకోవడంతో 'ఓజీ'కి మరింత ప్లస్ కానుంది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రానున్న ఈ చిత్రంలో పవన్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఎప్పుడో రావాల్సిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ బిజీ షెడ్యూల్ కారణంగా కాస్త ఆలస్యమైంది. చివరికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్‌కి సిద్ధమైంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఈ చిత్రానికి సంబంధించి స్టోరీ లైన్ ఒకటి బలంగా వినిపిస్తోంది. అదే నిజమైతే 'ఓజీ' బ్లాక్‌బస్టర్ కావడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చెప్పుకొస్తున్నారు. సోషల్‌మీడియాలో వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ... ముంబయి అండర్ వరల్డ్ నుండి పూర్తిగా మాయమైన 'ఓజస్ గంభీర' మళ్లీ తిరిగి రావడం, చీకటి ప్రపంచాన్ని శాసిస్తోన్న నిరంకుశ శత్రువైన ఓమి భావుని మట్టి కరిపించి తన సామ్రాజ్యాన్ని మళ్లీ ఎలా హస్తగతం చేసుకున్నాడన్నది చిత్ర కథగా తెలుస్తుంది. ఓజస్ గంభీర ప్రత్యర్థుల్ని ఎంత కిరాతకంగా హతమార్చాడు, నమ్మక ద్రోహానికి పాల్పడిన వారిని ఎలా శిక్షించాడు వంటి సీన్స్‌ని సుజీత్ చాలా అద్భుతంగా తెరకెక్కించాడట. పదేళ్లు కనిపించకుండా పోయిన ఓజస్ ఎక్కడికి వెళ్లాడు, ఏం చేశాడు అన్నది ఏ మాత్రం గెస్ చేయలేరట. కథ వినడానికి రొటీ-న్‌గానే ఉన్నా సుజీత్ టేకింగ్ సినిమాని మరో స్థాయికి తీసుకెళతాడని ముచ్చటించుకుంటున్నారు. వినాయక చవితి సందర్భంగా రిలీజ్ చేసిన 'సువ్వి సువ్వి' సాంగ్‌లో అయితే పవన్ లుక్ ఫ్యాన్స్‌కి తెగ నచ్చేసింది అని చెప్పాలి. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# మిరాయ్ చిత్రంపై అంచనాలు పెంచిన ట్రైలర్

ఈ మధ్యకాలంలో వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలు కూడా గ్రాఫిక్స్ విషయంలో నెటిజన్లను మెప్పించలేక ట్రోలింగ్ బారిన పడుతున్నాయి. కానీ యంగ్ హీరో తేజ సజ్జ పరిమిత బడ్జెట్‌లోనూ వావ్ ఫ్యాక్టర్ ఉన్న విజువల్ సినిమాలతో సూపర్ హీరోగా ఎదుగుతున్నాడు. 'హనుమాన్' తర్వాత ఆయన జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుని, పాన్ ఇండియా ప్రేక్షకులకు యూనివర్సల్ కంటెంట్ అందిస్తున్నాడు. తాజాగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' ట్రైలర్ రిలీజ్ అయింది. కేవలం మూడు నిమిషాల -ట్రైలర్ మాత్రమే అయినా, సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది. ప్రారంభం నుండి ముగింపు వరకు ప్రతి ఫ్రేమ్ గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉంది. ఈ మధ్యకాలంలో ఇంత యునానిమస్ పాజిటివ్ రెస్పాన్స్ పొందిన -ట్రైలర్ మరొకటి రాలేదని చెప్పాలి. -ట్రైలర్‌లో హీరో తేజ సజ్జ, విలన్ కోసం వెతికే తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలు, వాటిని అడ్డుకునే యోధుడి పోరాటం, ఎనర్జిటిక్ యాక్షన్ స్టంట్స్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ అందించిన విధంగా సన్నివేశాలు ఉన్నాయి. యోధుడిగా కనిపించబోతున్న తేజ.. మరోసారి సూపర్ హీరోగా -ట్రైలర్‌తో సక్సెస్ అయ్యాడు. -ట్రైలర్ చివర్లో శ్రీరాముడు షాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో సోషల్ మీడియాలో ప్రశంసలు పొందుతోంది. ఈ సినిమాలో డైనమిక్ హీరో మంచు మనోజ్, సీనియర్ హీరోయిన్ శ్రియ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొత్తంగా, ఈ ఫాంటసీ యాక్షన్-అడ్వెంచర్ సినిమా పాన్ ఇండియా ప్రేక్షకులకు అంచనాలను పెంచుతూ, సెప్టెంబర్ 12న బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధంగా ఉంది.



# అల్లు అరవింద్ ఇంట విషాదం

## అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత

### భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు





అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుం ది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనక రత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపే వారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభి,మానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దా రు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు న్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# జర్నలిస్టు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనది

- సమాజసేవ చేసే జర్నలిస్టులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి.
- నారాయణపేట లో జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.



**నారాయణపేట ఆగస్టు30( సమయం న్యూస్).:** జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతయుతమైనదని, ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయూ) ఆధ్వర్యంలో నారాయణపేట లైన్స్ క్లబ్, హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీ నేత్రా సనత్ నగర్ వారి సహకారంతో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్ లో శనివారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నలుగురు వైద్య నిపుణులతో కూడిన 12 మంది మలక్ పేట్ యశోద ఆస్పత్రి వైద్య బృందం ఇక్కడికి వచ్చి జర్నలిస్టులకు, వారి కుటుంబీకులకు వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఇదో అద్భుత కార్యక్రమమని ఐజేయూ యూనియన్ సభ్యులను ఆమె అభినందించారు. జర్నలిజం అనేది ఒత్తిడి తో కూడుకున్న వృత్తి అని, వార్తా సేకరణలో నిమగ్నమై సమయానికి తినకుండా జర్నలిస్టులు పని చేస్తారని, ఇలాంటి శిబిరాల సమయంలో వారు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గుండె కు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలు ఇవ్వాలని తెలిపారు. ఫోర్త్ ఎస్టేట్ లో (శాసన సభ, కార్య నిర్వాహక శాఖ, న్యాయ వ్యవస్థ) మీడియా నాలుగవది అని ఆమె గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది చాలా బాధ్యతతో చేసే పని అన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా మిగతా మూడు వ్యవస్థలు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అని చూస్తుందన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ఏదైనా రుగ్మత వచ్చినప్పుడే హాస్పిటల్ కు వెళ్తారని, కానీ అలా కాకుండా ఆరు నెలలు,లేదా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో మెన్ పవర్, వెహికల్ పవర్ ఉంటాయన్నారు. శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని, దానికి పరీక్షలు అవసరమన్నారు. ఈసీజీ, టు డీ ఇకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జర్నలిస్టులతో పాటు వారి కుటుంబీకులు పరీక్షలు చేసుకోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. ఒకప్పటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టులు ఉచిత సేవ చేస్తూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా కేవలం పేరు కోసం వార్తలు ఇస్తుంటారని తెలిపారు. ఇదో పవిత్రమైన వృత్తి అని, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నారాయణపేటలో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా ప్రాబల్యం ఎక్కువైందని నిజా నిజాలు తెలియకుండా వార్తలను వ్యాప్తి చేస్తున్నారన్నారు. జర్నలిజం నైతిక విలువలను కాపాడుకునేందుకు వచ్చే నెల జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే మంచి వార్తలు ఇవ్వగలుగుతారని, లేకపోతే మైండ్ పనిచేయదన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంపై దృష్టి పెడితే విజయం సాధించవచ్చనీ అన్నారు. సేవా దృక్పథంతో సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శిబిరంలో మొత్తం 350 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నామని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లాలో జర్నలిస్టుల పరంగా చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకైనా జిల్లా కలెక్టర్ ఎస్పీలు సహకారం ఉంటుందని తమ యూనియల్ సభ్యులు చెబుతుంటారని, ఇకపై తమ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు కూడా కలెక్టర్ ఎస్పీలు సహకారం అందించాలని మధు గౌడ్ కోరారు. లయన్స్ క్లబ్ సభ్యులకు, మలక్ పేట్ యశోద ఆస్పత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతోపాటు మిగతా ముఖ్యులను యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. చివరగా కలెక్టర్, ఎస్పీ కలిసి శిబిరంలో ఏర్పాటుచేసిన ఈసీజీ టుడి ఇకో పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించి, శిబిరంలో ఉన్న మిగతా అన్ని వైద్య పరీక్షల కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎంఏ రషీద్, టి యు డబ్ల్యూ జే ఐజే యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోయిలకొండ నారాయణరెడ్డి, శివశంకర్, యూనియన్ వైద్య విభాగ కన్వీనర్ గద్వాల సంజీవ్ కుమార్, సభ్యులు నక్క శ్రీనివాస్, గణప రఘు, రాజేష్ కుమార్, సులిగం సురేష్ కుమార్ తో పాటు యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




**ఖమ్మం , ఆగస్టు 30 : ( సమయం న్యూస్ )** ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు, ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు. ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ పాస్ యంత్రాలు, లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవేక్షించాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ, ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ , రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు .రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వీలుగా ఉప కేంద్రాలకు తాత్కాలిక ప్రాతిపదికన లైసెన్స్ లను జారీ చేశామని అన్నారు. సబ్ సెంటర్ కు వచ్చే యూరియా స్టాక్ వచ్చిన రోజే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుందని అన్నారు. యూరియా స్టాక్ వచ్చిన రోజు సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా పంపిణీ అంశం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో యూరియా పంపిణీ అంశం ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ లు పర్యవేక్షిస్తారని, ఎటువంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు పై రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భారీ క్యూ లైన్ ల అవసరం లేకుండా ఏ సమయంలో వచ్చి ఎరువులు తీసుకోవాలో రైతులకు నిర్దిష్ట సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ అన్వర్, కూసుమంచి ఏడిఏ ఎం. సతీష్, ఏ ఓ టెక్నికల్ ఎస్. పవన్ కుమార్, ఎంపిఈఓలు, ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిటిలు, ఆర్ఐలు, ఎంపిఓలు., ఇరిగేషన్ ఏఈ లు, ఏఈఓ., విఏఓ., పంచాయతీ సెక్రటరీలు, సొసైటీ సీఈఓలు, సొసైటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు



# ఆరోగ్య పాఠశాల ప్రోగ్రామ్ లో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సందేశం

- ఆరోగ్య పాఠశాలల కార్యక్రమం -విద్యార్థులకు కలెక్టర్ సందేశం




**ఆదిలాబాద్ ఆగస్ట్30( సమయం న్యూస్).:** బోరజ్ మండలం, గిమ్మా ఆరోగ్య పాఠశాలల కార్యక్రమం లో భాగంగా శనివారం గిమ్మ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యపరమైన అలవాట్లు చిన్న వయసులోనే అలవర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శుభ్రత, పౌష్టికాహారం, వ్యాయామం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. "మానసిక, శారీరక ఆరోగ్యం మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి," అని తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు .ఈ సందర్భంగా ఈ రోజు టాపిక్ వ్యక్తిత్వ మానసిక వికాసానికి ప్రాధాన్యత లో భాగంగా ఆరోగ్యపరంగానే కాదు, వ్యక్తిత్వ వికాసం , మానసిక వికాసం కూడా విద్యార్థుల అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. "విద్యార్థులు పాఠశాలలో అభ్యాసించే ప్రతి విషయం, వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అవకాశంగా మారాలన్నారు. సానుకూల ఆలోచన, ఆత్మవిశ్వాసం, సామూహిక వ్యవహార శైలి వంటి అంశాలు మానసిక వికాసానికి మార్గం వేస్తాయి," అని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆరోగ్యంపై ప్రదర్శనలు నిర్వహించగా, మానసిక ఆరోగ్యంపై ఉపన్యాసాలు, చర్చలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మజ, రిసోర్స్ పర్సన్ అజయ్, ఉపాధ్యాయులు,, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుని కలిసిన.జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల



**శివంపేట్ ఆగష్టు 30 ( సమయం న్యూస్):** భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారిని బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల హైదరాబాద్ లో కలవడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ నన్ను భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మెదక్ ఎంపీ రఘునందన్ రావు , మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు నీవంతు కృషి చేయాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గెలిచి భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు.





**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు నగరంలోని 58 వ డివిజన్ స్నేహ నగర్,59 వ డివిజన్ ఇందిరా నగర్,63 వ డివిజన్ రహమత్ నగర్,సోమిడి లలో గల వినాయక మండపాలలో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ గణనాథుడి ఆరాధనతో ప్రతి ఇంట సంతోషం, ఐశ్వర్యం, అభివృద్ధి నిండాలని కోరుకుంటున్నాను. ఈ పండుగ మనలో భక్తి, శక్తి మాత్రమే కాక ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తుంది. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణపతులను ప్రతిష్టించడం ఆనందదాయకం. యువత పూజలతో పాటు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలి. గణనాథుడి ఆశీస్సులతో వరంగల్ పశ్చిమ నగరం మరింత అభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరికీ పూజ ఫలితం కలగాలని ఆయన కోరుకున్నారు. ఈ పూజ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రేమకూ ఓ ఇల్లు ఇవ్వండి!

- ఇండీ కుక్కపిల్లల దత్తతకు జీహెచ్ఎంసి పిలుపు




**హైదరాబాద్, ఆగస్ట్ 30,( సమయం న్యూస్) :** ప్రేమతో నిండిన ఒక చిన్న ప్రాణానికి మీరు ఓ ఇల్లు ఇస్తారా? అంటూఇండీ కుక్కపిల్లల దత్తతకు జీహెచ్ఎంసి వినూత్న రీతిలో ఆహ్వానం పలుకుతుంది.బి ఎ హీరో ,దత్తత తీసుకోండి, షాపింగ్ వద్దు ( Be a Hero. Adopt, Dont Shop) నినాదంతో బంజారా హిల్స్ కాసు బ్రహ్మానందరెడ్డి (కేబీఆర్) పార్కులో ఈ నెల 31 నఉదయం 7:00 గంటల నుండి 10:00 గంటల వరకు ఇండీ కుక్కపిల్లల ప్రత్యేక దత్తత మేళా జీహెచ్ఎంసి నిర్వహిస్తుంది.

దత్తత కోసం వచ్చే పప్పీ డాగ్ లవర్స్ కోసం డివార్మింగ్ చేసి, టీకాలు వేసిన, ఆరోగ్యకరం, నమ్మకమైన ఫ్రెండ్లీ కుక్క పిల్లలను మేళా లో ప్రదర్శనగా ఉంచుతారు. వీటి సంరక్షణ కూడా సులభమే. మేళాలో ఉంచే అందమైన ఫ్రెండ్లీ పప్పిలు దత్తత తీసుకున్న వ్యక్తులనే కాకుండా వారి కుటుంబానికి మంచి స్నేహితులుగా మారతారు. “దత్తత పూర్తిగా ఉచితం – కావలసింది మీ ప్రేమ మాత్రమే “.... అంటూ జీహెచ్ఎంసి పిలునిస్తుంది.జీహెచ్ఎంసి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఈ మేళా ప్రకటన పోస్ట్ చేయగా పప్పి లవర్స్ ను విశేషంగా ఆకట్టుకుంటుంది.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి



**హైదరాబాద్, ఆగస్టు 30, ( సమయం న్యూస్).:** హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్ వి కర్ణన్ శనివారం కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చుడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు.జూబ్లీ హిల్స్ శాసనసభ ఉప ఎన్నిక కోసం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల ప్రకారం, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ గోదాం లోపల ఉన్న వస్తువుల నిల్వ ఉన్న భద్రతా , స్థితిగతులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.

# అర్హతలు లేకుండా నకిలీ వైద్యం చేసిన వారి పై కఠిన చర్యలు తప్పవు.


జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి హెచ్చరిక.

**సూర్య పేట ఆగస్టు30 ( సమయం న్యూస్).:** అర్హతలు లేకుండా నకిలీ వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ హెచ్చరించారు. గతంలో వైద్యాధికారులు చేసిన తనిఖీలలో భాగంగా అర్హత లేకుండా కోదాడ పట్టణంలో లక్ష్మీ నవీన్ హాస్పిటల్ లో ఎండి పిజీషియన్ పి నవీన్ కుమార్ నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, పలుమార్లు నోటీసు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో నేటికీ అలాగే నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించి ఈరోజు సూర్యాపేట జిల్లా వైద్యాధికారి నవీన్ లక్ష్మీ నవీన్ హాస్పిటల్ ను సీజ్ చేసి మూసి వేయడం జరిగిందని, అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ ను తక్షణం రద్దు చేస్తున్నట్లు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి ప్రకటించారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

- కుడా విసి జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి





**హన్మకొండ ఆగస్టు30 ( సమయం న్యూస్). :** ఖిలా వరంగల్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి , సుందరికారణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కుడా వైస్ చైర్పర్సన్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ కుడా అధికారులతో కలిసి ఖిలా వరంగల్ లోని తూర్పు, పడమర, పశ్చిమ, ఉత్తర కోటలలో క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ గుండు చెరువు సుందరికరణ పనులను పరిశీలించారు. గుండు చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా చేపడుతున్న అడ్వెంచర్స్ స్పోర్ట్స్, వాకింగ్ ట్రాక్, ఫుడ్ కోర్ట్ పనులను పరిశీలించారు. కోట చుట్టూ మోట్ జీవ పునరుద్ధరణ (బయో డైవర్సిటీ) పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, డీఈ తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

● సీఎం రేవంత్‌రెడ్డి.

**శేరిలింగంపల్లి ఆగస్టు 30 సమయం న్యూస్. :** పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు,తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయ్యారు.మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యంగెస్ట్ ఎంపీ. సురవరం సుధాకర్‌రెడ్డి గుర్తింపు, ఆయన



సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారు” అని సీఎం వ్యాఖ్యానించారు.సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానం

**సూర్య పేట ఆగస్టు30 (సమయం న్యూస్) :** ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగుల బాధ్యత అతి కీలకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు 1995 లో డిప్యూటీ తహసీల్దార్ గా ప్రయాణం మొదలు పెట్టి గత 7 సంవత్సరాలుగా అదనపు కలెక్టర్ గా కుటుంబ సభ్యుల సహకారం తో,నిబద్ధత తో విధులు నిర్వహిస్తూ లక్షలాది మంది ప్రజలకి సేవ చేయటం చాలా అభినందనీయం అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. సంక్షేమ పథకాలలో ముఖ్యమైనవి హుజూర్ నగర్ నుండి సన్న బియ్యం పంపిణి, తిరుమలగిరి నుండి రేషన్ కార్డుల పంపిణీ పథకాలు అదనపు కలెక్టర్ సహకారం తో జిల్లాలో విజయవంతం చేశామని అన్నారు.అదనపు కలెక్టర్ ని




సమన్వయము చేసుకుంటూ గత యాసంగి ధాన్యం కొనుగోలు సమయంలో ఆకస్మిక వర్షాలు కురిసిన రైతులకి ఇలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించామని అలాగే సీ ఎం ఆర్ డెలివరీ లు కుడా వేగవంతంగా పూర్తి చేయటం జరిగిందని తెలిపారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయి లో పర్యటనలుచేసి భూ సమస్యలు పరిష్కరించటంలో ఎంతగానో కృషి చేశారు. మిగిలిన శేష జీవితం ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటున్నాని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారుపదవి విరమణ పొందుతున్న జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తన అనుభవాలు స్మరించుకుంటూ జీవితంలో కష్టే ఫలి అని నమ్మి డిప్యూటీ తహసీల్దార్ గా మొదలైన ప్రయాణం గత 7 సంవత్సరాలుగా ఐదు జిల్లాలలో అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించానని, నా జీవితం లో 26 కలెక్టర్ల వద్ద విధులు నిర్వహించానని తన 30 ఏళ్ల చరిత్రలో ప్రజలకి పనికొచ్చే ఏ విషయంలో పెండింగ్ పెట్టకుండా విధులు నిర్వహించానని, మనం చేసే విధుల ద్వారానే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. తన ఉద్యోగ రీత్యా విధులకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.ఆర్డీఓ లు వేణుమాదవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, జడ్పీ సి ఈ ఒ వివి అప్పారావు, జిల్లా అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది హాజరు అయ్యారు.



# వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు త్వరితంగా చేపట్టండి

గ్రేటర్ వరంగల్ నగర

మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.

**వరంగల్ ఆగస్టు30( సమయం న్యూస్). :** వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను త్వరితంగా మరమ్మత్తులు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో మేయర్ సమావేశమై వర్షా కాలం సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యలను తొలగించడానికి పలు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారులలో ఏర్పడ్డ గుంతలను మరమ్మతులు చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాలలో వరద నీళ్లు నిలువ ఉండకుండా మొరం వేసి సమాంతరంగా చేయాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా




వారి సౌకర్యార్థం వర్షాలు వచ్చిన తర్వాత రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా తొలగించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల వనరులను బలోపేతం చేయడం, పారిశుద్ధ్య ఏర్పాట్లను మెరుగుపరచడం తదితర చర్యలను చేపట్టాలని ఈ సందర్భంగా మేయర్ కోరారు.వర్షాకాలం దృష్ట్యా సరఫరా చేసే నీరు కలుషితం కాకుండా ఫిల్టర్ బెడ్ల వద్ద నిత్యం పరవేక్షిస్తూ అవసరమైన చోట వాల్వ్ మార్చాలని మేయర్ తెలిపారు.వర్షాల వద్ద దెబ్బతిన్న సెంట్రల్ మేడేన్లను మరమ్మతులు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఈ మహేందర్, ఈ ఈలు రవికుమార్, సంతోష్ బాబు, డి ఈ లు రవి కిరణ్, సారంగం, సతీష్ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు

# భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**హనుమకొండ ఆగస్ట్30( సమయం న్యూస్) : :** భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లావ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూభారతి దరఖాస్తుల పరిశీలన, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. మండలాల్లో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులను పరిష్కరించారు, ఇంకా ఎన్ని దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉంది, ఎన్ని దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయి, రిజెక్ట్ అయిన దరఖాస్తులలో ఏ కారణాలతో రిజెక్ట్ అయ్యాయి, వచ్చిన దరఖాస్తులలో వివాదాస్పద భూములు ఉన్నాయా, వారసత్వ భూముల విషయంలో సక్సెషన్ దరఖాస్తులను పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే వివరాలు, సాదాబైనామా దరఖాస్తుల గురించి కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరిష్కారానికి ఆమోద యోగ్యం కాని దరఖాస్తులను ఏయే కారణాలతో తిరస్కరించడానికి ఉన్న కారణాలను తెలియజేస్తూ వివరాల నివేదికను తహసీల్దార్లు అందజేయాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యల్లో భాగంగా తీసుకుంటున్న చర్యల్లో తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. అందుబాటులో లైసెన్స్డ్ సర్వేయర్లు ఉన్నారని, వారితో సర్వే ప్రక్రియ ను పూర్తి చేసి భూ సమస్యల ను పరిష్కారం చేయాలన్నారు. జిల్లా అద నపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై.వి. గణేష్, హను మకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారా యణ, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.